## పూర్తిస్థాయిలో పాకాల తైమంది కరార్



2లో..
రైతుల సమక్షంలో తైమంది నిర్ణయించిన ఎమ్మెల్యే


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 9, డిసెంబర్ 2024 | 16 పేజీలు




# అమ్మకు తోడుగా... ప్రజా సేవకు చేరువగా..



**ములుగు జిల్లా ప్రభాతవార్త:** సీతక్క... ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు.ధనసరి అనసూయ అనే అసలు పేరు కన్నా సీతక్క అంటేనే మారుమూల పల్లె నుండి ఢిల్లీ వరకు సుపరిచితం.సీతక్క అని చెబితే మాత్రం పసిపిల్లలకి సైతం ఠక్కున గుర్తుకొచ్చేస్తారు.ఆమె తనయుడైన ధనసరి సూర్య కూడా అమ్మకి (సీతక్క) తోడుగా ఉంటూ ప్రజా సేవకి చెరువగా ఉంటూ... సమాజ సేవలో ప్రజలకు దగ్గరయ్యి సేవలో తల్లికి మించిన తనయుడుగా ప్రజాక్షేత్రంలో మంచి గుర్తింపు పొందుతున్నాడు.

- సమాజ సేవతో ప్రజలతో మమేకమవుతున్న ధనసరి సూర్య..
- సూర్య పదునైన వ్యూహాలతో గడిచిన ఎన్నికలలో అత్యధిక మెజార్టీ దిశగా అడుగులు...
- అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నేనున్నానంటూ భరోసా ఇస్తున్న రేపటితరం నాయకుడు

2 లో..

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



2 లో..

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మరిపెడ, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటి కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌లతో కలసి అమృత్ పథకం నిదుల క్రింద అంచనా రూ.25.58కోట్లు మహిళా సాధికారిక ఇందిరమ్మ క్యాంటిన్ ప్రారంబోత్సవం, మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగాణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా రూ.5లక్షలు, అబ్బాయిపాలెంలో మోడల్ అంగన్వాడి కేంద్రం ప్రారంభం, ఫ్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.



2లో..

# తిను బండారాలు విషతుల్యం

- ఓ వైపు కిరాణం... మరో వైపు ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్
- అదేమి కావంటున్న షాపు యజమాని
- ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలి

**ములుగు, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో ఓ ఫర్టిలైజర్ యజమాని కిరాణం షాపు, ఫర్టిలైజర్‌లను ఒకే చోట నిర్వహిస్తున్నాడు. దీనితో కిరాణం షాపు లోని ఆహార పదార్థాలు విషతుల్యమవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలో గత కొన్నేళ్లుగా కిరాణం షాపు, ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపు నిర్వహణ జరుపుతుండటంతో ప్రజలు ఫుడ్ ఐటెంల ద్వారా విషతుల్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయి.



# గణపురం కోటగుళ్ళు, గణపసముద్రం సరస్సు అభివృద్ధికి అడుగులు

**ప్రభాత ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి :** కాకతీయుల కళా వైభవానికి కొత్త రూపం సంతరించుకోనుంది.కాకతీయులు నిర్మించిన రామప్ప ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన రామప్ప సరసన ఇప్పుడు కోట గుళ్ళ కు స్థానం దక్కింది. కోటగుళ్ల చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించగా ఉమ్మడిగా రామప్ప దేవాలయ అభివృద్ధి తో పాటు కోటగుళ్ళకు అవకాశం కల్పించారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి..

- రామప్ప సరసన కోటగుళ్ళకు ప్రత్యేక స్థానం
- మొదటిసారి కోటగుళ్ళు అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు.
- రామప్ప, కోట గుళ్ళు , గణపసముద్రం,ఇంచర్ల అభివృద్ధి కి రూ.73,74 కోట్ల నిధుల కేటాయింపు
- కోటగుళ్ళ చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం సాస్కీ పథకంలో నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల
- టూరిజం హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం

2 లో..

# అమ్మకు తోడుగా... ప్రజా సేవకు చేరువగా...





మొదటిపేజీ తరువాయి

గడచిన 2023 అసెంబ్లీ ఎన్నికలలో అభిమాన బలగం అండదండలతో పార్టీ నాయకత్వాన్ని ఒక్కతాటిపై నడిపిస్తూ వారి సహకారంతో ధనసరి సూర్య ప్రజల ఆదరాభిమానాలను ఓటింగ్ గా మలచి అత్యధిక మెజారిటీతో సీతక్క గెలుపొందడంలో అహర్నిశలు కృషి చేశారు.అడవి నుంచి అసెంబ్లీ దాకా అనేక ఆటుపోట్లతో రాటుదేలి ఐరన్ లేడీగా పిలవబడే సీతక్కకు ప్రాంతాలకు,పార్టీలకు అతీతంగా ఆమెకు ప్రత్యేకత ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.నిత్యం సమాజ సేవలో ముందుంటూ ప్రజల మధ్య ఉండే సీతక్కకు ఆస్తులు లేకున్నా అభిమాన బలగం ఎక్కువే... ఆమె వారసుడిగా సమాజ సేవ చేస్తూ రాజకీయాల్లోకి దూసుకొచ్చిన యువ రాజకీయ కెరటం సూర్య. ఆత్మీయులు, అభిమానులు సూర్య బాయ్ అని అనే పిలుచుకునే ఈ యువ నాయకుడు ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలలో భాగస్వామ్యమై రాజకీయాల్లో తనదైన శైలితో ముందుకెళ్తున్నాడు. పోరుబాట వదిలి రాజకీయ ప్రస్థానంలో అడుగుపెట్టిన నాటినుండి సీతక్క ప్రజలతో మమేకమయ్యే ఉన్నారు.నేడు సూర్య కూడా సీతక్క ప్రోద్భలంతో రాజకీయ రంగంలో దూసుకెళ్తున్న దనసరి సూర్య భవిష్యత్తులో మంచి విలువలు కలిగిన రాజకీయ నాయకుడు అవుతాడు అనడంలో ఎటువంటి సందేహం లేదు.వేదిక ఏదైనా సరే ప్రత్యర్థి పార్టీ నాయకులు విసిరే ప్రశ్నలుకి సమాధానం చెబుతూ,ఆ పార్టీ నేతలపై పదునైన ప్రశ్నలను సంధిస్తూ ఆకట్టుకునే మాటకారితనంతో దూసుకెళ్తున్నాడు. సందర్భం ఏదైనా కానీ, సమస్య ఏదైనా కానీ సూరన్నా... అంటే... అక్కడ ఆ సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడాల్సిందే... తన దృష్టికి వచ్చిన సమస్యలను అధిష్టానానికి చేరవేస్తూ రాష్ట్రస్థాయిలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నాడు. మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికలలో ఇన్చార్జిగా ఉండి ఎంపీ బలరాం నాయక్ గెలుపులో అత్యధిక మెజారిటీకి కృషిచేసి, ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా నెగ్గుకు రాగలడన్న ఘనత సొంతం చేసుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎక్కడ కూడా తడబాటు పడకుండా అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేస్తూ, తను ఏం చేస్తున్నాడనే తన అంతరంగం ఎవరికి అంతు పట్టకుండా పార్టీని గెలుపు వాకిలి ముందట నిలిపాడు.ములుగు నియోజకవర్గానికి పక్కనే ఉన్న పినపాక నియోజకవర్గం లో కూడా అసెంబ్లీ ఎన్నికలలో యువతకు దగ్గరై అక్కడ అభ్యర్థి అఖండ మెజారిటీగా గెలుపొందడంలో ధనసరి సూర్య కీలకంగా వ్యవహరించాడు. సమకాలిన రాజకీయాలలో తనదైన చిత్తశుద్ధితో నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తూ, ప్రజాక్షేత్రంలో అమ్మకి తోడుగా ఉంటున్న సూర్య భవిష్యత్తు రాజకీయాలలో మరింత ఎత్తుకు ఎదగాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.





# తిను బండారాలు విషతుల్యం

మొదటిపేజీ తరువాయి




వివరాల లోకి వెళితే మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఓ వ్యక్తి సుధ ఫర్టిలైజర్ పేరున ఫెస్టిసైడ్స్ (క్రిమి సంహారక మందులు) షాపును నిర్వహిస్తున్నారు. అదే భవనంలో ఇంకో షట్టర్‌లో కిరాణం షాపు నిర్వహిస్తున్నారు. రెండు షాపులు ప్రక్క ప్రక్కనే ఉండటంతో ప్రజలు కొనుగోలు చేసే తినుబండారాలు విషతుల్యమై ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లల్లే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని ఫుడ్ అధికారులు ధృవీకరిస్తున్నారు. ఈ విషయమై సదరు షాపు యజమాని దృష్టికి తీసుకెళ్లగా రెండు షాపులు ప్రక్క ప్రక్కన ఉంటే ఏం కాదని అంటున్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బ తినకుండా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తెలిపారు.

**ఫుడ్ ఐటెంలు, ఫెస్టిసైడ్స్ ప్రక్క ప్రక్కన ఉండకూడదు**

**ములుగు జిల్లా ఫుడ్ అధికారి**

రాంచందాపూర్ గ్రామంలో కిరాణం షాపు, ఫెస్టిసైడ్ షాపులు రెండు ఒకే ఇంట్లో నిర్వహిస్తున్నారని, దీనితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ఫుడ్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. తిను బండాలకు సంబంధించిన కిరాణం షాపులోని ఫుడ్ ఐటెంలు విషతుల్యమయ్యే అవకాశం ఉందని, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటాని వారు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతుబంధు పథకాలు అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో పండిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5లక్షల రుణ సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం ఆహర్నిశలు కృషిచేస్తుందన్నారు. సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, జిల్లా అధికారులు కిరణ్‌కుమార్, మరియన్న, జయశ్రీ, గణేష్, ధనమ్మ, తహశీల్దారు సైదులు, సిడిపిఓ ఎల్లమ్మ, ఎపివో రాములు, మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపురం కోటగుళ్ళు, గణపసముద్రం సరస్సు అభివృద్ధికి అడుగులు

మొదటిపేజీ తరువాయి

కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్ళకు త్వరలో మహార్దశ పట్టనుంది. రామప్ప కోటగుళ్లతోపాటు గణప సముద్రం, సరస్సు, రామప్ప సమీపంలో ఉన్న ఇంచర్ల గ్రామాన్ని కూడా సాస్కి పథకం లో చేర్చి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. కాకతీయుల కట్టడాలకు రోజురోజుకు పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఆలయాలభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్యాతిక వారసత్వ వృద్ధి పథకం (ప్రసాద్) 2022లో చేర్చింది. సాస్కీ స్కీం ద్వారా మరింత అభివృద్ధి చేయనున్నారు. రామప్ప సరసన కోటగుళ్ళకు స్థానంరామప్ప కోటగుళ్లు రెండు ఆలయాలను కాకతీయులు నిర్మించినప్పటికీ రామప్ప కు మాత్రం ప్రపంచ పఠంలో స్థానం దక్కింది శిథిలావస్థకు చేరిన కోటగుళ్ళు నిరాధారణకు గురికాగా 18 సంవత్సరాల క్రితం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి దాతల సహకారంతో ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను నిర్మించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి వేడుకలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి. ఆలయాన్ని సందర్శించేందుకు పర్యటకులు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రామప్ప కు కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటగుళ్ల అభివృద్ధికి నడుం బిగించింది. కోట గుళ్ళు గణప సముద్రం సరస్సు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఇదే మొదటిసారి. గతంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించి కొంత పనులు మాత్రమే పూర్తి చేసింది.టూరిజం హబ్ లో స్థానం దక్కించుకున్న కోట గుళ్ళు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించక మరుగునపడి శిథిలావస్థకు చేరుకున్న కోట గుళ్ళు ఆలయం నేడు కేంద్ర ప్రభుత్వం సాస్కి పథకం లో రామప్ప తో పాటు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రూ. 73,74 కోట్లు కేటాయించింది. దీంతో కేంద్ర పర్యాటక శాఖ నూతనంగా తయారు చేసే టూరిజం హబ్ లో కోట గుళ్ళ కు స్థానం దక్కింది. కోట గుళ్ల లో సాస్కి స్కీమ్ లో చేయనున్న పనులు ఇవే..స్కల్ప్చర్ గార్డెన్, కొత్త రకమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం, పార్కింగ్ ప్రాంతం, సీలింగ్ మండపం, సీటింగ్ బెంచీలు, తాగునీరు, డస్ట్ బిన్‌లు, సంకేతాలు, ఆన్‌సైట్ ల్యాండ్‌స్కేపింగ్. ఆన్‌సైట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్. తదితర పనులు చేయనున్నారు. గణపసముద్రం సరస్సు కట్ట సుందరీకరణ కోసం గణపసముద్రం సరస్సులో సెక్యూరిటీ, ఎంట్రన్స్ గేట్, పార్కింగ్ ప్రాంతం. అడ్మిన్, రెస్టారెంట్, వాష్‌రూమ్‌లు, లేక్ వ్యూ వాక్‌వే. పిల్లల ఆట స్థలం, లేక్ వ్యూ కాటేజీలు. 6ఎమ్ వెడల్పు గల సిసి రోడ్, నిర్మాణం మెడ్ ల్యాండ్‌స్కేపింగ్‌తో పాదచారుల మార్గం, లేక్ వ్యూ. పాయింట్, ఫ్లోటింగ్ జెట్టీ ,బోటింగ్ పాయింట్. ఏర్పాటు చేయనున్నారు.మరిన్ని నిధులు తెస్తాం టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుభూపాలపల్లి నియోజకవర్గంలో చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వాటి అభివృద్ధికి ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాం ముఖ్యంగా కోటగుళ్ళు, గణప సముద్రం సరస్సు పాండవుల గుట్టలు ,మైలారం సున్నపు గుహలు, నాపాక దేవాలయం తో పాటు కోటంచ దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం ప్రస్తుతం మంజూరైన నిధులే కాకుండా మరిన్ని నిధులు తెచ్చి ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్పని కలుపుకొని గణపురం మండలం గాంధీనగర్ నుండి జంగాలపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది.





# భారీ వర్షాలకు ఆకేరు ఆనకట్ట ధ్వంసం

### పూర్తిగా ధ్వంసమైన

### గంగమ్మ ఆలయం

<u>చిన్నగూడూరు,డిసెంబర్8,ప్రభాతవార్త</u>

గత ఆగస్టు నెలలో కనీవిని ఎరుగని అత్యధిక వర్షాపాతం నమోదు కావడంతో ఎన్నడూ లేనివిధంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు తెగిన చెరువులు, కుంటల వలన ఆకేరు వాగుకు ఎన్నడూ లేని విధంగా భారీ వరద సంభవించడంతో రైతుల పొలాలు నీట మునుగడమే కాకుండా వందల ఎకరాల సాగుభూమి సాకుకు పనికిరాకుండా కోట్టుకపోయి తీవ్ర నష్టం వాటిటిల్లిందని తెలిపారు.

**-ధ్వంసమైన ఆనకట్ట:** మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలకు జిల్లాలో తెగిన చెరువుల వలన మండలకేంద్రంలోని ఆకేరువాగుపై నిర్మించబడిన ఆనకట్ట తీవ్రంగా దెబ్బతిన్నది. దీని కింద వందల ఎకరాల సాగుభూమి సాగుకోసం అప్పటి ప్రభుత్వాలు ముందుచూపుతో ఇరువైపులా



కాలువలతో నిర్మించడం జరిగిందనర్నారు. ఆనకట్టు తన రూపాన్ని కల్పోయింది. పంటపొలాలకు నిరందించడానికి ఆకేరువాగుకు ఉన్న ప్రధాన కుడికాలువ వరద ఉదృతికి గండిపడి నీరు మొత్తం వెళ్లిపోతుంది. కాలమై కరువైనట్లు కొన్నిరోజుల్లో ఆ గండి పూడ్చకపోతే నీరుమొత్తం వెళ్లిపోయి ఏడాని రూపం దర్శనమిస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి మరల్చి పునర్నిర్మాణం చేయాలని రైతులు కోరారు. వంతెన రహదారి మార్గం పూర్తిగా కొట్టుకపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.

**అతివృష్టికి అతలాకుతలం ఆరూనే అందాలు :**ఒకప్పుడు ఆకేరుచుట్టూ ఉన్న ప్రకృతి అందాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకునేవి. చుట్టూ పచ్చదనం, మరోవైపు వంతెనపై నుండి నీరు జల పారడం, అటుపక్కనే ఉన్న గంగామాత దేవాలయం ఉన్నాయి.

**పూర్తిగా ధ్వంసమైన గంగమ్మ ఆలయం :** ఆకేరువాగు ఒడ్డున ఉన్న కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం గంగమ్మతల్లి. ప్లిలలు లేని వారికి సంతాన సౌభ్యాగాన్ని కలిగించే ఆలయం భారీ వరదలకు పూర్తిగా ధ్వంసమైంది. ఒకప్పుడు రైతులు వర్షాకాలంలో తమ పొలాల్లో పనులు మొదలు పెట్టేటప్పుడు తల్లికి ముడుపు చెల్లించి కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆదివారం వచ్చిందంటే జాతర సంబరాలు :** కొరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అడగగానే వరమిచ్చే గంగమ్మతల్లి దేవాలయం భారీగా వచ్చిన వరదలకు పూర్తిగా ధ్వంసమైంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పట్టించుకొని మరల గంగమ్మ ఆలయం పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకరావాలని గంగమ్మతల్లిని భక్తులు పూజించారు.

# పోరుబాట మరువని యువనేత

### -తండ్రి నడిచిన బాటలోనే

### తన పయనం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ

### సభ్యునిగా ఎన్నికైన గ్యానం వాసు

<u>వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :</u>

1996 సంవత్సరంలో విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ జెండా పట్టి పోరుబాటలో అడుగుపెట్టిన గ్యానం వాసు ప్రస్తుతం సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా, వెంకటాపురం మండల కార్యదర్శిగా బాధ్యతల్లోకి వచ్చాడు. ఉమ్మడి భద్రాచలం డివిజన్ నాయకుడిగా వెంకటాపురం మండలం సీపీఎం పార్టీ అభివృద్ధి కి జీవితాంతం కృషి చేసిన అమరజీవి గ్యానం. సారయ్య కుమారుడు గ్యానం వాసు. ఒకనాడు వారి ఇల్లు పార్టీ నాయకులు ప్రజల రాకపోకలతో కలకలలాడేది. ఇంటికి వచ్చే పార్టీ నాయకులు, ప్రజలతో ఆ ఇంట్లో నిత్యం పోరాటాలు ఆందోళనలు ప్రజా సమస్యలపై చర్చలు సాగుతుండేవి. అలాంటి సమయంలో విద్యార్థిగా ఉన్న వాసు పై సిపిఎం పార్టీ ప్రభావం, పోరాటాల ముద్ర గట్టిగానే పడింది విద్యార్థుల సమస్యలపై పోరాడే ఎస్ఎఫ్ఐ నాయకుల సైతం సారయ్య ఇంటికి వచ్చి పోయేవారు. ఆ సందర్భంలోనే వాసుకి ఎస్ఎఫ్ఐ నాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ పరిచయాలు వాసుని ఎస్ఎఫ్ఐ సంఘానికి వెంకటాపురం మండల నాయకుడిని చేసి అనేక పోరాటాలకు విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించేలా చేసింది. పుస్తకాల సమస్య, టీచర్ల కొరత, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వెంకటాపురం వాజేడు మండలాలలో జరిగిన విద్యార్థి ఉద్యమాలకు వాసు నాయకత్వం వహించాడు. ఆనాడు ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ నాయకత్వంతో సమన్వయంతో పని చేశారు. అలా ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన కమిటీ సభ్యునిగా 1997, 1998లో ఎన్నికయ్యాడు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్న వాసుకి 2000 సంవత్సరంలో సిపిఎం లో సభ్యత్వం లభించింది. ఆనాటి నుండి సిపిఎం పార్టీ రాజకీయ విధానానికి కట్టుబడి ఎర్ర జెండా పోరాటాలను విజయవంతం చేయడంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. వెంకటాపురం మండలంలో యాకన్న గూడెం నుండి బర్లగూడెం వరకు మండలంలోని ప్రతి ఊరిలో అందరికీ తెలిసిన నేతగా ప్రజల మనిషిగా పనిచేసిన అమరజీవి గ్యానం



సారయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ పోరుబాటలో ముందుకు సాగుతున్నాడు. వాజేడు మండలంలో2003 సంవత్సరంలో ప్రజాశక్తి దినపత్రిక విలేఖరిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై పలు వార్తలు రాశారు. పోరాటాలకు అండగా నిలిచారు. 2006వ సంవత్సరంలో సిపిఎం వెంకటాపురం మండల కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. అమరజీవి గుర్రం వెంకటేశ్వర్లు నాయకత్వంలో మండలంలో జరిగిన వ్యవసాయ కూలీ పోరాటాలు జయప్రదం చేయడంలో ముఖ్య భూమిక పోషించాడు 2007 స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ తరఫున వార్డు మెంబర్ గా ఎన్నికై ఐదు సంవత్సరాల పాటు పంచాయతీ ఉప సర్పంచ్ గా 11 నెలల పాటు సర్పంచ్ గా పనిచేసే మేజర్ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 2013లో డివైఎఫ్ఐ మండల నాయకుడిగా పని చేశారు. ఆ తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో కూలి రేట్ల పెంపు ఉద్యమం, పోడు భూముల సమస్య, ఇంటి స్థలాల ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. 32 గ్రామాలలో 11 రోజులపాటు కూలీల చేత సమ్మె చేయించాడు ఆ సమయంలో ధనిక రైతులు, ఆనాటి అధికార పార్టీ నాయకుల బెదిరింపులను లెక్కచేయకుండా సమ్మెకు నాయకత్వం వహించి రోజుకి 150 రూపాయలు కూలి పెంచడం జరిగింది. 2014 సంవత్సరంలో సిపిఎం భద్రాచలం డివిజన్ మహాసభలు వెంకటాపురంలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయడంలో వాసు క్రియాశీలక పాత్ర నిర్వహించాడు. 2014 సంవత్సరంలో సిపిఎం భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికై డివిజన్ కమిటీలు రద్దు అయ్యే వరకు ఆ బాధ్యతలలో కొనసాగారు. జిల్లాల విభజన నేపథ్యంలో వెంకటాపురం మండలం మొదట భూపాలపల్లి జిల్లాలో ఆ తరువాత ములుగు జిల్లాలో కలవడంతో ప్రస్తుతం ములుగు జిల్లా సిపిఎం పార్టీలో కార్యదర్శి వర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా మహాసభలు 2016లో వెంకటాపురంలో విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించాడు. 2022 సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై 31 గ్రామాలలో 19 రోజులపాటు కూలిపోరాటం సమ్మె చేయించి 200 రూపాయలు ఉన్న కూలీని 300 రూపాయల వరకు కూలీ రేట్లు పెంచడంలో కీలకంగా వ్యవహరించాడు. నాగారంలో వారం రోజులపాటు కూలీల చేత సమ్మె చేయించి 180 రూపాయలు ఉన్న కూలిని 250 రూపాయల వరకు పెంచడంలో ముఖ్యపాత్ర పోషించాడు. కార్మిక వర్గ పక్షపాతిగా వ్యవసాయ కూలీలు, పేద రైతులు, వివిధ రంగాల కార్మిక ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచాడు 2004 సంవత్సరంలో సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా, డాక్టర్ మీడియా బాబురావు ఎంపీగా గెలిపించడంలోను 2009, 2014, 2019,2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేశాడు, నమ్మిన సిపిఎం సిద్ధాంతం కోసం తండ్రి నడిచిన పోరుబాటలో కొనసాగుతున్న వాసుకి విద్యార్థి దశ నుండి నేటి వరకు పోరాటాలలో తాను నిర్వహించిన పాత్రను గుర్తించిన సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా బాధ్యతలు అప్పగించింది. భద్రాచలం డివిజన్ అమరవీరుల స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని వాసు చెప్తున్నాడు. యువనేత సారధ్యంలో ఉద్యమాలు ఉధృతంగా సాగాలని పలువురు ప్రజాసంఘాలు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఆశిస్తున్నారు.

# తొర్రూరు వార్త

## మృతురాలుకు ఘన నివాళ్ళు

<u>నెల్లికుదురు,డిసెంబర్ 8, ప్రభాతవార్త</u>



మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శోభ మరణం తీరనిలోటని డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు.కాగ మృతురాలు పార్ధివదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిన్నతనంలో శోభ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందటం బాదాకరమన్నారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపి,కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ స్దానికి నాయకులు ఇట్టి దేవేందర్‌రెడ్డి,పాశం వీరయ్య,పెరుమాండ్ల మురళి,ప్రణయ్,యాదగిరి,అశోక్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్దాయికి ఖోఖో,కబడ్డీ జట్ల ఎంపిక

<u>ఇనుగుర్తి,డిసెంబర్ 8, ప్రభాతవార్త</u>



ప్రజాపాలన విజయోత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో నిర్వహించిన సిఎం కప్ పోటీలలో కబడ్డీ,వాలిబాల్‌లో మండల స్దాయికి ఎంపికైన విద్యార్దులను ఆదివారం పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న అభినందించిన జిల్లా,రాష్టస్దాయిల్లో రాణించాలని,క్రీడా విద్యార్దులకు తనస్వంతఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జి వెంకన్న,పిడి తాళ్ళ ప్రణయ్,సీనియర్ క్రీడాకారులు కావటి రవి,కూటి కంటి కిరణ్,మల్లంపల్లి అనీల్ కుమార్,ప్రణయ్.వీరరాజు విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## మోప దుగ్గొండి మండల కమిటీ ఎన్నిక

<u>దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త</u>

దుగ్గొండి మండల మోప అధ్యక్షుడిగా ఒరుగంటి తిరుపతి ముదిరాజ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని గిర్నిబావిలో ఆదివారం మోప పిజి ముదిరాజ్ సమావేశం జరిగింది.ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్, ఉపాధ్యక్షులు గంగబోయిన నీరంజన్, ఒరుగంటి అశోక్, సంయుక్త కార్యదర్శులుగా మేక నవీన్, పొన్నం రాజు, కోశాధికారి దండు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు మేదరి నవీన్, దండు అఖిల్, బొల్ల రమేష్, కొమురయ్య, బోనగిరి రాజు, కుమార్ ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మోప వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేయాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీ వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎలబోయిన రాజు, మేక రాజు, ఒరుగంటి రమేష్, వంశీ, రాసమల్ల సుధాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.






## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం

**బీజేపీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**ఆరు గ్యారంటీల ప్రభుత్వంపై బీజేపీ నిరసన**

**మహాదేవపూర్ నుండి కొయ్యూరు నాగులమ్మ వరకు బైక్ ర్యాలీ**

కాటారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలో విఫలం అయిందని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆరు గ్యారెంటీల మీద ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీని మహాదేవపూర్ నుండి కొయ్యూరు నాగులమ్మ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి, పూసాల రాజేంద్రప్రసాద్, దుర్గం తిరుపతి, కేతిరి రాజు, తోడే వీరారెడ్డి, చీర్ల తిరుపతి, దోలి అర్జయ్య, మంత్రి సునీల్, బొంతల రవి, జిల్లెల శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి, రవీంద్ర చారి, స్వామి యాదవ్, కోటన్న, పెంట మధు, బాపు రెడ్డి, వేణు నాయక్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థులు

కాటారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సైన్స్ ఫెయిర్ లో మూడు విభాగాల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. సైన్స్ విభాగంలో మహిళల భద్రత కోసం ప్రత్యేక పరికరాలు రూపొందించిన అంజు శ్రీ, అభినవి, మల్లీవర్షన్ అగ్రికల్చర్ మిషన్ ను తయారుచేసిన అద్నాన్, గోవర్ధన్ లు ద్వితీయ స్థానంలో నిలిచారు. మాథ్స్ విభాగంలో తేల్స్ సిద్ధాంతంతో సిరి చందన, సాయి చరణ్య లు ద్వితీయ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆదర్శ విద్యార్థులు సృజనాత్మకతతో రూపొందించిన ప్రాజెక్టులు అందరి ప్రశంసలు అందుకున్నాయి. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డీఈఓ రాజేందర్, డీఎస్ఓ స్వామిలు సర్టిఫికెట్స్, షీల్డ్ లను అందజేశారు. మూడు విభాగాల్లో విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషితలు హర్షం వ్యక్తం చేసి సన్మానించారు.



## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునికి ఘన సన్మానం

కాటారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ధన్వాడ గ్రామానికి చెందిన చీటూరి మహేష్ గౌడ్ ఇటీవలే నిర్వహించిన యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో చీటూరి మహేష్ ని కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు, చల్ల బన్నీ, మారగోని కార్తీక్ లు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ధన్వాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అధ్యక్షునికి ఘన సన్మానం

కాటారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బీసీ ముద్దు బిడ్డ చీమల సందీప్ ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం ఇంచార్జ్ దుర్కి కుమార్ లు కలిసి ఆదివారం శాలువాతో చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా చీమల సందీప్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శ

మహాముత్తారం, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం బోర్లగూడెంలో ఆదివారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి,వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బోర్లగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు చకినాల రవి తండ్రి చకినాల లచ్చయ్య మృతిచెందగా 5వ రోజు కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, గ్రామ శాఖ అధ్యక్షులు నవరమ్ నాయక్, డీసీసీ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి వావిళ్ళ పాపయ్య, నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, ఠాకూర్ రవి, బొబ్బల కొమరయ్య, గండ్ర రామారావు, పులియాల సంజీవ్, జాగం రాజయ్య, అనోదుల కుమార్, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :

పినపాక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహాద్రి మనోజ్‌కుమార్, అశ్వాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్కా అశోక్‌లు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిశారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధ్యక్షులుగా వారు గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఎన్నికైన యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ జనసేన రాష్ట్ర ఇంచార్జ్

కాళేశ్వరం,డిసెంబర్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శుభానంద దేవి ఆలయంలో అలయ అర్చకులు శేష వస్త్రాలు తో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జనసేన రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ కాళేశ్వరం నుండి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి పనులు ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేసినప్పటికీ పనులలో తీవ్ర జాప్యం జరుగుతుందని రహదారి పనులు త్వరగా పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు పనుల విషయమై తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని వారు తెలిపారు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని త్వరగా రహదారి పనులు పూర్తి అయ్యేలా చూడాలని కోరారు. ఆయన వెంట మంథని నియోజకవర్గం ఇంచార్జ్ మాయ రమేష్,జక్రిపోతుల సనత్, కాల్వ రాజశేఖర్, షేక్ దీన్ మహ్మద్, శేషజ్వల రాజేష్,పొలోజు అవినాష్,నార రవికాంత్,బుర్రి రాకేష్,బిరెల్లి సుమన్, రాజు,ప్రశాంత్, సాగర్ ,సురేష్,తదితరులు పాల్గొన్నారు

## మేమెంతో మాకంత వాటా కావాలి

**-బీసీ ఐక్య వేదిక**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం బీసీ ఐక్య వేదిక 33 కులాల కన్వీనర్ల సమావేశం ఆదివారం గోల్డ్ స్మిత్ కాలనీలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మండపంలో కన్వీనర్ బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో కో.కన్వీనర్లు కడియం రామాచారి,తాళ్ల రవికుమార్, బండారు నాగేశ్వరావు, అనుగోజు నరసింహాచారి, మేకల మల్లుబాబు, కోపానటి శాంతరావు, అనుమల్ల గంగాధర్, గండేపల్లి హనుమంతరావు ,కొమ్మనపల్లి రమణ, ఏకుల రామచందారావు పాల్గొని మాట్లాడుతూ ... ఈ 75 సంవత్సరాల నుండి బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకుపినపాక నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు నారాయణ దొర ఖండన సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిశీతి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ కులగణన అనంతరం బీసీల 50 రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. మేమెంతో మా కంత వాటా ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ స్కీంను వెంటనే తొలిగించాలని ధనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమం లో 33 కులాలు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## క్రీడామైదానానికి స్థలం కేటాయించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు గొందిగూడెం క్రీడాకారులు**

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :

అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి క్రీడామైదానానికి స్థలం కేటాయించాలని కోరాతూ వినతిపత్రం అందజేశారు. 3సంవత్సరాల క్రితం గొందిగూడెం గ్రామపంచాయతీలో అధికారులు పార్కు కోసం 5ఎకరాల స్థలాన్ని కేటాయించారని, దానిని క్రీడామైదానంగా కేటాయించాలని సదరు అధికారులను ఆదేశించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒరుగంటి భిక్షమయ్య, గొందిగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీ బస్సుల టికెట్ చార్జీపై 10 రాయితీ

### డిసెంబరు నెలలో ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

*డిసెంబర్ 8, ప్రభాతవార్త బాలసముద్రం*

:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (గిబిళీళిగిది) ఏసీ బస్సుల బేసిక్ టికెట్ చార్జీపై 10 శాతం రాయితీ ప్రకటించింది. ఈ ఆఫర్ డిసెంబర్ నెలలో లహరి ఏసీ స్లీపర్, ఏసీ సీటర్ స్లీపర్, మరియు రాజధాని బస్సులకు అందుబాటులో ఉంటుంది అని వరంగల్ రీజియన్ మేనేజర్ శ్రీ డి. విజయభాను తెలియజేశారు. ప్రయాణికులకు అధిక స్థాయి సౌకర్యాలను మరింత సమీపంలోకి తీసుకురావడం, ప్రయాణాన్ని మరింత అందుబాటుగా చేయడం ఈ ఆఫర్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల కోసం ఈ 10 తగ్గింపు అన్ని ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న రూట్లకు వర్తిస్తుంది అని అన్నారు. ప్రయాణికులు ఈ ఆఫర్‌ను ఉపయోగించుకొని సౌక ర్యవం తమైన ప్రయాణం వినియోగించ ుకోగలరని ఒక ప్రకటనలో ప్రయా ణికుల ను ఆర్టీసీ రీజినల్ మేనేజ ర్ డి. విజయభాను కోరారు. మరిన్ని వివరాల కోసం ప్రయ ాణికులు 9959226056, నంబర్‌కు సంప్రదించవచ్చు అని తెలియజేశారు.






## గత పాలకులు శాయంపేటలో అంబులెన్స్ ఇవ్వలేని పరిస్థితి.

*.శాయంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త :*

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శాయంపేట అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాని కష్టమే నా వృత్తి నియోజకవర్గ సమస్యలే నా వ్యాపారం మట్టిలో కలిసేదాకా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పేదవాళ్లే నా వృత్తిగా పనిచేస్తా అని అన్నారు. గత పాలకులు మిగులు రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పు చేశారు. అప్పుచేసి ఎవరికి ప్రగబెట్టారంటే దళిత గిరిజన కుటుంబాలకు మూడెకరాలు ఇస్తానని ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేదు ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు నిరుద్యోగ యువతులు చనిపోయిన కూడా గత ప్రభుత్వ ముఖ్యమంత్రి పరామర్శించలేదు అని అన్నారు. కడుపు కట్టుకొని నిజాయితీగా 6 గ్యారంటీలో ఐదు అమలు చేశాం ఇంకొకటి అతి త్వరలో అమలు చేయబోతున్నాం అని అన్నారు. ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా లేదు. పోయినోడు అప్పులు చేసిపోతే నెలకు 7 లక్షల కోట్లకు మిత్తి 6,500 కోట్లు మిత్తి కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలకు ఇచ్చిన మాట కట్టుబడి నిజాయితీగా కడుపు కట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అందరం నిజాయితీగా పని చేస్తున్నామని అన్నారు. గతంలో



శాయంపేట లో గోడకూలి అంబులెన్స్ ఫోన్ చేస్తే చనిపోయిన తర్వాత అంబులెన్స్ వచ్చిందని అంబులెన్స్ ఉంటే పేదవాడి ప్రాణం కాపాడేది అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీగా శాయంపేట మండలం కి అంబులెన్స్ ని ఇవ్వడం జరిగిందన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపియాలని అన్నారు............మాజీ ఎమ్మెల్యే పై విరుచుకుపడిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు......భూపాలపల్లి పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గాంధీనగర్ గుట్టను లీజుకు తీసుకుంటే ఆ లీజును క్యాన్సిల్ చేసి దళిత గిరిజన బిడ్డలకు 146 కోట్లతో హాస్టల్ భవనం కడుతున్నామన్నారు. గతంలో పెద్ద పదవి వచ్చి లబ్బర్ సింగ్....అబ్బర్ సింగ్ లెక్క బుయ్యి... బూయ్యిమని.. కార్లు వేసుకొని విప్ లుగా తిరిగారు. శాయంపేటలో అంబులెన్స్ ఇవ్వలేని వ్యక్తులు ఏం ఒరగబెట్టారు అని అడుగుతున్నా అన్నారు

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముస్తాక్ నేహాల్.

*.డిసెంబర్ 8, ప్రభాతవార్త బాలసముద్రం*

:హన్మకొండ 58 వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయినారు. మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేసారు. ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మరియు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నాకు సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా వారియర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు.

*.డిసెంబర్ 8, ప్రభాతవార్త బాలసముద్రం*



:హనుమకొండ సేయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో నిర్వహిస్తున్న మహిళా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క ) గారు, ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, మేయర్ గుండు సుధారాణి గారు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు.

# మర్రిగూడెం లో సువర్ణపాక పుల్లయ్య వర్ధంతి వేడుకలు

*గంగారం డిసెంబర్ 08ప్రభాతవార్త*

గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామంలో సువర్ణపక పుల్లయ్య 33వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు పుల్లయ్య స్మారక స్థూపం దగ్గర పుల్లయ్య చిత్రపటానికి మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన గిరిజనేతరులకు అండగా నిలిచి నిజంల దాడులకు ఎదురోడ్డి నిరంతరం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదివాసీ యోధుడు సువర్ణపాక పుల్లయ్య చిరస్మరణీయుడని ఆదివాసీ బతుకులు బాగుపడాలని స్వయం పాలనా అధికారం ప్రత్యేక రాష్ట్రం కోసం సుదీర్ఘపోరాటాలు చేశారన్నారు. ఏజెన్సీలో నిజాం రజాకారులు ఆదివాసీలపై దాడులుచేస్తూ వారితో వెట్టిచాకిరీ చేయించుకోవడంతో పాటు మహిళలపై కొనసాగించిన అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన సువర్ణపాక పుల్లయ్య ఆశయా సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ ఉమ్మడి మండలం మాజీ జడ్పీటీసీ సువర్ణపాక పుల్లక్క, మర్రిగూడెం మాజీ



సర్పంచ్ మద్దెల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సువర్ణపాక సమ్మారావు, గొల్లపల్లి తనీషా, సువర్ణపాక భోజరావు, కుటుంబ సభ్యులు సువర్ణపాక కాంతారావు, జగ్గారావు, దీపక్, కార్తీక్ మర్రిగూడెం దొర పటేల్ పుల్సాం శివ, సువర్ణపాక లక్ష్మీనర్సు, భోజయ్య, సువర్ణపాక నరేందర్, పుల్సాం వికాష్, గొంది వినయ్, యాప సమ్మయ్య, రాగయ్య, రమేష్, రామచందర్, పర్శక రామస్వామి, బుచ్చిరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఈపాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రం ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్‌పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు జల్లె నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆ పార్టీ నాయకులు పలువురు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఓబిసి చైర్మన్ మేకల వీరన్నయాదవ్ సహకారంతో బియ్యం అందజేసారు. కార్యక్రమంలో చిట్ల రవి, కత్తెరశాల శ్రీనివాస్, బానోతు కిషన్, మాసాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తలకిందులైన ట్రాక్టర్ కింద యువకుడు

*కొత్తగూడ డిసెంబర్ 8 ప్రభాతవార్త :*

తలకిందులై డాక్టర్ కింద పడిన యువకుడు సంఘటన కోనాపురం గ్రామపంచాయతీలో ని పంట పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేస్తుండగా తిరగబడ్డ ట్రాక్టర్ డ్రైవర్ బుద్దినేని రవి కి తీవ్ర గాయాలు, తప్పిన పెను ప్రమాదం.. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు.



## ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

వెలమ సామాజిక వర్గాన్ని దుర్భాషలాడుతూ అనుచత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన వెలుమ సంక్షేమ సంఘం నాయకులు జలగం ప్రమోద్‌కుమార్, పిన్నింటి సుధాకర్‌రావు, మట్టపల్లి నవనీతరావులు డిమాండ్ చేసారు. ఈమేరకు వారు గూడూరులో మాట్లాడుతూ చట్టసభకు చెందిన వ్యక్తి వెలమ సామజిక వర్గానికి చెందిన వారిని భయభ్రాంతులకు గురిచేసే విధంగా భౌతికదాడులకు పాల్పడతామని బహిరంగంగా మాట్లాడి శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా, జాతి సమైక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం గర్హనీయమని అన్నారు. ఈ సమావేశంలో జలగం సంపత్‌రావు, చెవులపల్లి దేవేందర్‌రావు, తక్కళ్లపల్లి నవీన్ పాల్గొన్నారు.

## శ్రీసూర్యదేవునికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియాన గర్‌లో వేంచేసియున్న శ్రీవే ణుగోపాలస్వామి ఆలయంలో ఆదివార ం సందర్భంగా శ్రీసూర ్యదేవునికి సూర్య నమసా ్కరవ ులు, సహస్రనామ , అభిోషకవ ులు, హా రతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాధుని రం గభట్ట రాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచ ంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## షార్ట్ సర్క్యూట్ తో హార్వెస్టర్ దగ్ధం

**రూపాయలు 10 లక్షలు ఆస్తి నష్టం**

**వరి కోత యంత్రం యజమానిని ఆదుకోవాలని**

**ప్రభుత్వాన్ని కోరుతున్న రైతులు**

*ములుగు డిసెంబర్ 8 ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని లింగాపూర్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్తో హార్వెస్టర్ దగ్ధమైంది. ఈ సంఘటనలో దగ్ధమైన హార్వెస్టర్ సుమారు 10లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు యజమాని పేర్కొన్నారు. బొమ్మల శ్రీనివాస్ కు చెందిన హార్వెస్టర్ ప్రమాదవశాత్తు ఇంజన్ నుండి మంటలు చెల్లరేగడంతో కాలిపోయింది జవహర్ నగర్ మోడల్ స్కూల్ వెనక వరి పంట కోస్తున్న క్రమంలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరం. నష్టపోయిన యజమానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బీసీలు రాజ్యాధికారం సాధించాలి

**బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,**

**మాజీ ఎంపీపీ, సర్పంచ్ ఆశాడుపు దేవేందర్**

*ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :*



బీసీలు రాజ్యాధికారం చర్చాగోష్టిలో తెలంగాణ తొలి శాసనసభా స్పీకర్ శ్రీ సిరికొండ మధుసూదనాచారి తో ఆదివారం హైదారాబాద్ అసెంబ్లీ హాలులోని తన ఛాంబర్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చాలా విషయాలు వారితో చర్చించడం జరిగింది. బీసీలు రాజ్యాధికారం కోసం చేస్తున్న ప్రతి కార్యక్రమంలో ముందుంటానని చారీ చెప్పడం జరిగిందని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆషాడపు దేవేందర్ అన్నారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :*

మణుగూరు మండలంలో పోలీస్శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మణుగూరు సీఐ ఎస్.సతీష్కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో వాహనతనిఖీలు నిర్వహించారు. అనంతరం వలస గొత్తికోయ గ్రామం విప్పలగుంపును సందర్శించారు. కొత్తవారు ఎవరైనావస్తే తమకు సమాచారం అందజేయాలని, వారి వివరాలు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోరాటమే మార్గం

**- తెలంగాణ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి**

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :*



విద్యుత్రంగం ప్రైవేటీకరణ కోసం కేంద్రప్రభుత్వం నూతన విద్యుత్చట్టాన్ని తీసుకువచ్చిందని, ప్రభుత్వరంగ సంస్థల రక్షణకోసం పోరాటమే మార్గమని తెలంగాణ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని డీవీ రాయల్ ఫంక్షన్హాలు నందు నిర్వహించిన యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా 4వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. విద్యుత్రంగాన్ని ప్రైవేటుపరం చేసి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం కేంద్రప్రభుత్వం 2019లో నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి, ఉత్పత్తిరంగానికి, ఆర్థికవ్యవస్థకు విద్యుత్రంగం ఇరుసులాంటిదన్నారు. ప్రైవేటు కంపెనీలకు, విదేశీకంపెనీలకు విద్యుత్రంగంలో భాగస్వామ్యం కల్పించడం అత్యంత ప్రమాదకరమన్నారు. విద్యుత్ సంస్థలు ప్రైవేటుపరమైతే కార్మికుల హక్కులన్నీ కాలరాయబడతాయన్నారు. తొలుత యూనియన్ సీనియర్ నాయకులు దొంగల వెంకన్న యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్, పులి గణేష్, ప్రసాద్, బుల్లి వెంకటరాజు, గద్దల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, శ్రీనివాస్, శ్రీనివాస్వర్మ, వెంకన్న, సీతారాములు, సత్యనారాయణ, రమేష్, మధు, లీలావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమహోత్సవం

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :*



మణుగూరు మండలం పీవీకాలనీలోని అయ్యప్పస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యషష్టి సందర్భంగా ఆదివారం శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడిని అభినందించిన ఎమ్మెల్యే పాయం

*అశ్వాపురం, డిసెంబర్ 08, ప్రభాతవార్త.*



ఇటీవల విడుదలై న యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో సత్తాచాటి అశ్వాపురం మండలంలో విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బూర్కా అశోక్, వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ ఎన్నికైన సందర్భంగా ఆదివారం మణుగూరు ప్రజా భవన్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాయం అధ్యక్ష ,ఉపాధ్యక్షుడికి స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ లో సత్తా చాటిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ,యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని యూత్ కాంగ్రెస్ ని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పాయం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మట్ట వీరభద్రారెడ్డి, పాయం సర్వేశ్వరరావు, పోడియం అనిల్,గుడ్ల వెంకన్న,రాజేష్,పండు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్ తరలింపు పట్ల బీఆర్ఎస్ పార్టీ ధర్నా

*అశ్వాపురం, డిసెంబర్ 08, ప్రభాతవార్త.*



అశ్వాపురం మండలానికి మంజూరైన నవోదయ స్కూల్ ను పినపాక మండలానికి తరలించడం పట్ల నేడు (సోమవారం) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు కృషితో మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని బీజీ కొత్తూరు గ్రామంలో నవోదయ పాఠశాల నిర్మాణం కొరకు భూసేకరణ జరిగిందని, మరియు స్కూల్ వరకు బీ టీ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మూర్ఖపు ఆలోచనతో నవోదయ స్కూల్ ను పినపాక మండలానికి తరలించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని కాదని, పినపాక మండలంలోని గోపాలరావు పేటలో రెండు పంటలు పండే భూమిని కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సీతారామ పంప్ హౌస్ దగ్గర పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణానికి 50 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించగా, దానిని కృష్ణ సాగర్ కు తరలించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నవోదయ స్కూల్ ను అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే ధర్నా కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే అర్హత రేగాకు లేదు

*పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 8.*



కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు లేదని, ఆయనకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయే అనే విషయం ఆయన గుర్తుంచుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాల పార్టీ అని రేగా కాంతారావు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అయన అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేగా కాంతారావును గెలిపిస్తే గెలిచిన తర్వాత పార్టీని,కార్యకర్తలను మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలోకి జంప్ అయ్యింది నిజం కాదా అన్నారు. పాయం వెంకటేశ్వర్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలలో దూసుకుపోతున్నారన్నారు.వచ్చే 2029 ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మా పాయం వెంకటేశ్వర్లుని డేబ్బే వేల మెజారిటీతో గెలిపించుకోవడం జరుగుతుందని అయన సవాల్ విసిరారు.పినపాక గడ్డ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు కాంగ్రెస్ అడ్డా అని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్,మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు,తోలం అర్జున్,మాడె రామనాథం,మాడే పాపారావు,ఎట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారానికి మోక్షం ....!

**పనులు చేపట్టడంలో అధికారలదే ఆలశ్యం**
**నిధులు మంజూరు చేసిన ములుగు కలెక్టర్**
**హర్షం వ్యక్తం చేసిన పూజారుల సంఘం**
**శాఖలవారిగా నిధులను కేటాయించిన వైనం**
**మంత్రి సీతక్క కృషితోనే అని భక్తుల హర్షం**
**రూ.3.86 కోట్ల నిధులు కలెక్టర్ గ్రాంట్ మంజూరు**



*తాడ్వాయి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

లక్షలాది మంది భక్తులు ఎదురు చూసే మినీ జాతరకు ఎట్టకేలకు ప్రభుత్వం నుండి మోక్షం లభించింది. మినీ మేడారం పై పట్టింపులేదు. నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని వరుస కథనాలు వచ్చాయి. ములుగు జిల్లా కలెక్టర్ నిధుల నుండి



అన్ని శాఖల వారు పంపిన ప్రతిపాధనలు పరిశీలించి ఉన్న నిధుల నుండి పరిపాటిగా నిధులను కేటాయిస్తూ ఆదేశాలను జారీ చేసినట్లు తెలిసింది. కానీ అధికారులు మాత్రం ఇప్పటికీ నిద్ర మత్తు వీడలేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ రెండు మూడు రోజుల్లో మంత్రి సీతక్క మినీ జాతరపై సమీక్షను మేడారంలో లేక, జిల్లా కేంద్రంలో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. నిధులైతే మంజూరు చేశారు కానీ శాఖల వారిగా పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియకుడానే పోయింది. మినీ జాతర వారం రోజులు ఉందనగా, అధికారులు రావడం జగమెరిగిన సత్యమే అంటున్నారు. తూతూ మంత్రంగా చేయడం లక్షల్లో భక్తులు రావడంతో హడావిడిలో పనులు చేయడం పరిపాటిగా మారింది. కరెంటు పనులు యదావిధిగా ఉన్నాయి. వాటిని కొద్దిగా సవరించితే పెద్ద జాతరలో అమర్చిన సమాగ్రినే మళ్లీ ఉపయోగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మినీ జాతరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ ద్వారా తెలపడం హర్షించదగిన విషయమని పూజారుల సంఘం తెలిపింది. ప్రభుత్వం తన బాధ్యత నెరవేర్చింది. పనులు ప్రారంభించడమే అధికారుల వంతుగా మారింది.

**శాఖలవారిగా ఇచ్చిన నిధులు :** మినీ జాతరలో చేపట్టే పనులకు శాఖలవారిగా నిధులను కేటాయించారు. నెలన్నర ముందగానే ప్రభుత్వం నిధులను మంజూరు చేయమని కలెక్టర్ దివాకర టిఎస్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో శాఖలుగా ఏ శాఖకు ఎంత ఎంత అనేది వెల్లడించారు. ఐటిడిఏ (డ్రైవర్ వెల్ఫేర్) 1.72 కోట్లు, మిషన్ భగీరథ 24.70 లక్షలు, విద్యుత్ శాఖ రూ. 42 లక్షలు, పంచాయతీ రాజ్‌శాఖ 18.83 లక్షలు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖకు ప్రత్యేకంగా కేటాయించిన నిధులు.మత్స్యశాఖకు రూ. 5 లక్షలు, అటవీశాఖకు రూ.20 లక్షలు, డిడబ్ల్యూవో రూ. 5 లక్షలు, ఇరిగేషన్ 12.90 లక్షలు, పౌర సంబంధాలశాఖ కు రూ. 4.50 లక్షలు కేటాయించారు. మొత్తం 10 శాఖలకు గాను రూ. 3. 86 కోట్ల 45 వేల నిధులు కేటయించడం జరిగింది. అధికారులకు తెలియజేస్తూ కలెక్టర్ ప్రత్యేక గ్రాంట్ నుండి మినీ జాతరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విధంగా కలెక్టర్ గ్రాంట్ నుండి నెల ముందుగానే నిధులు ఇవ్వడం సంతోషకరమంటున్నారు.

**సీతక్క కృషితోనే ముందస్తుగా నిధులు మంజూరు :** మినీ మేడారానికి నిధులు లేని పక్షంలో ప్రభుత్వం కలెక్టర్ నిధుల నుండి నిధులను కేటాయించారు. మంత్రి సీతక్క కృషితోనే ఈ నిధులు మంజూరు కావడం పట్ల భక్తులు, పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ తూతూ మంత్రంగా పనులు చేసేశారు. నిధులు కేటాయింపు లేదనే దానిపై ప్రత్యేక శ్రద్ధ ఎవరూ తీసుకోలేదు ఈ సారి మాత్రం ఫిబ్రవరిలో మినీ జాతర ఉంటే అధికారులు మాత్రం తమ వద్ద నిధులు లేవని చేతులు ఎత్తేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు అయ్యే విధంగా మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారు. పలు గ్రామాల ప్రజలు, అధికారులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా శాశ్వతంగా భక్తులకు రోడ్లు నిర్మిస్తున్నారు. విఐపీలు వెళ్లేందుకు శాశ్వతంగా సీసీ రోడ్లు మంజూరు చేశారు. ఊరట్టం, కన్నెపల్లి,కాలవపల్లికి కూడా తారు రోడ్డు మంజూరు చేయించారు. భక్తులతో పాటు ప్రజలకు రుణపడి ఉంటారని అంటున్నారు.

**అధికారులు పనులు ప్రారంభించడమే ఆలస్యం:** మినీ జాతరకు అధికారులు పనులు ప్రారంభించడమే ఆ లస్యం అనేది తెలుస్తుంది. రెండు నెలల కాలంగా నిధులు మంజూరు చేస్తే తామెందుకు పనులు ప్రారంభించమనేది అధికారులు పలు దఫాలుగా అనడం, ఆ నోటా, ఈనోటా కాకుండా సమావేశాల్లో అనడంతో ఈ విషయం మంత్రి దృష్టికి వెళ్లింది. ఇప్పుడు మంత్రి చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసింది. అధికారులు బాధ్యతగా పనులు చేపట్టడమే ఆలస్యమని అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మినీ జాతర బరువు బాధ్యతలు అధికారులపైనే ఉంది.

# ఏటూరునాగారం వార్త

## సరిహద్దు గ్రామీణ అటవీ ప్రాంతాలలో పోలీసుల విస్తృత తనిఖీలు

**ఎస్సై తాజుద్దీన్**

*ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త*



సరిహద్దు గ్రామీణ అటవీ ప్రాంతాలలో ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం సివిల్, సిఆర్పిఎఫ్ ప్రత్యేక బలగాలతో పోలీసుల విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టుల వారోత్స వాలు నేడు చివరి రోజు కావడం, చల్పాక అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ ను నిరసిస్తూ మావోయిస్టులు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున మొహరించి తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతాలు, రొయ్యూరు అటవీ గ్రామీణ ప్రాంతాలు, ముల్లకట్ట వంతెన జాతీయ ప్రధాన రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. సరిహద్దు పరిసర గ్రామాలు, గుత్తి కోయ గుడాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలను ముమ్మరం చేశారు. మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండు, ప్రధాన రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహన ధ్రువీకరణ పత్రాలు వారి గుర్తింపు కార్డులను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకుంటూ అనుమానితులను అదుపులో తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పి ఎఫ్ ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

## డీసీఎం కారు ఢీ

**క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్**
**మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి**
**ఎర్రబెల్లి,ఎమ్మార్పీఎస్ నా యకులు**
**ఒకరు చికిత్స పొందుతూ మృతి**

*ఐనవోలు,ప్రభాతవార్త*



డీసీఎం, కారు ఢీకొని ఒకరు తీవ్ర గా యాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి,పంతి ని గ్రామంలో ఆదివారం చోటుచేసు కుంది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపి న వివరాల ప్రకారం సూర్యాపేట జి ల్లాకు చెందిన వేమ లక్ష్మణ్ డీసీఎం లో పత్తి లోడుతో వరంగల్ వైపు వెళ్తుండగా ఖమ్మం వైపు వెళ్తున్న కారు డ్రైవర్ పేరాల శ్యాంసుందర్ తప్పిదం వల్ల డీసీఎం,కారు,ద్విచక్ర వాహనం ఢీకొనడంతో డీసీఎం బ లంగా చింత చెట్టుకు తాకడంతో డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కపోయా రు.సమాచారం అందుకున్న ఐన వోలు ఎస్సై, సిబ్బంది హుటాహు టిన సంఘటన స్థలానికి చేరుకొని జెసిపి సహాయంతో డీసీఎం డ్రైవర్ని బయటకి తీశారు.అటుగా వెళుతు న్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తోపాటు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కులు బిర్రు మహేందర్ లు క్షతగా త్రున్ని స్ట్రేచర్ పై వేసి 108 వాహ నంలో ఎంజిఎం ఆసుపత్రికి తరలిం చి మానవత్వాన్ని చాటుకున్నారు. జాతీయ రహదారిపై నిలిచి పోయి న వాహనాల ట్రాఫిక్ ని పోలీ సులు క్లియర్ చేశారు.డీసీఎం డ్రై వ ర్ వేమ లక్ష్మణ్ ఏంజెమ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెం దినట్లు ఎస్సై తెలిపారు.

## ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక,కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... గత మూడు సంవత్స రాలుగా నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో,దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొన్ని శాఖల అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల బీఎస్పీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## గ్యార్మీ షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న వనమా

*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం జామియా మజీద్ నందు గ్యార్మీ షరీఫ్ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ఆ యొక్క దేవుని ఆశీస్సులు పొంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఎ రజాక్ అన్వర్ భాష అడ్వకేట్ సాదిక్ గౌస్ భాయ్ యాకూబ్ కాద్రి కరీం సాబ్ ముస్లిం సోదరులందరూ పాల్గొనడం జరిగింది . ఈసందర్భంగా అందరికీ అన్నదానం చేశారు.

## వజ్రోత్సవాల నిర్వహణకు పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968 నుండి 2023 వ విద్యా సంవత్సరం వరకు చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులచే వజ్రోత్స వాలు నిర్వహించుకునేందుకు ఆదివారం ఆ పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వారు పలు తీర్మాణాలు చేసుకుఒని వేడుకలకు "జెడ్పిహెచ్ఎస్ ఈఎన్ఆర్ వజ్రోత్సవ వేడుకలు" గా నామకరణం చేసేందుకు తీర్మాణించుకున్నారు. పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసిన వారందరితోపాటు ఉపాధ్యాయులను కూడా ఆహ్వానించాలని నిర్ణయించుకున్నారు. ఈ వేడుకలను ఎలా నిర్వహించుకోవాలనే అంశంపై సమావేశానికి హాజరైనటువంటి పలువురు వక్తలు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల పూర్తి చిరునామాలు సేకరించడంతోపాటు ఆయా సంవత్స రాల వారిగా విద్యార్థులకు సమాచారం అందించేందుకు ప్రతి బ్యాచ్‌కు చెందిన వారి అట్టి బాధ్యతలను చూసుకునేలా తీర్మణింనించుకున్నారు. ఈ వజ్రోత్సవ వేడుకలకు ప్రస్తుతం 30 మందితో అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈనెల 15వ తేదీన చేపట్టాల్సిన చర్యలపై చర్చించతలట్టారు. ఈ సమావేశంలో 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా సాగిన పల్లి వేట

**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో పల్లివేట వైభవం కేరళను మురిపిస్తున్నది.ఆదివారం నర్సంపేట పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ ఆధ్వర్యంలో పల్లివేట మహోత్సవం నిర్వహించగా గోగుల రాణాప్రతాప్ రెడ్డి నిర్వహిస్తూ సర్వసైన్య అధ్యక్షుడిగా ఉండగా ఆలయ అర్చకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ పూజ నిర్వహణలో నర్సంపేట నగర పురపాలక సంఘం చైర్మన్ గుంటి రజిని కిషన్ కోరిక మేరకు అయ్యప్ప స్వామిని పంచలోహ విగ్రహాన్ని మా పరివార ప్రాంతంలో వేటకు తీసుకువెళ్తామని ఆలయ చైర్మన్‌ను రాతపూర్వకంగా కోరుకోగా వారి కోరిక మేరకు సర్వసైన్య అధ్యక్షుడు పల్లి అయ్యప్ప ఆలయం నుండి బయలుదేరిన శోభయాత్ర నగరం నడిబొడ్డున అనేక కళా నృత్యాలతో టపాసులు డప్పు మేళాలు సన్నాయి కేరళ బృందం వైయిద్యాలతో నర్సంపేట ప్రజలు భక్తులు ఆనందాన్ని పరవశింపజేస్తుండగా అతిపెద్ద మహిళలు కోలాటాల బృందంచే మాలదర స్వాములు వేషాలు నృత్యాలు చేస్తూ శోభాయాత్రతో నగర పురపాలక పరివరానికి తీసుకురాగా పుంగవనం యందు నగర పురపాలక సంఘం నూతన వస్త్రాలు పల్లివేట దాతకు సమర్పించగా మంగళహారతులతో స్వామివారిని ఆహ్వానిస్తూ అడవి ప్రాంతంగా మార్చిన చెట్ల మధ్యలో పులివేట రాక్షస వేట మహిషిని వధించి రాక్షసులను సంహరించి క్రూర మృగాలను సైతం అడ్డుకట్టగా తన ధర్మశాస్త్ర అయ్యప్ప రూపంలో పల్లె ప్రతాపు ఇల్లుతో సంహరిస్తూ భక్తులకు మాలదర స్వాములకు అన్నదానం మహా ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా, చేకిలం కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, శింగిరికొండ వేణుగోపాల్, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య, ఇరుకుల్ల వీరలింగం, మిడిదొడ్డి బాబురావు, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్, భరత్ కపిల్ స్వామి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీను, కార్తీక్, కిరణ్, చెంచారావు, ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, ఆలయ అర్చకులు, నగర పురపాలక సంఘం చైర్మన్ గుంటి రజిని కిషన్, సానిటైజర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ కందుల రాజేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు









# పర్యాటక కేంద్రాలపై పట్టింపు లేనట్లుగా అటవీశాఖ .... !

## ఆదివారం అయితే హైవే రోడ్డుపై అడవిలో విహారం
## గాలికి వదిలేసినట్లుగా అటవీశాఖ అతిథి గృహాలు
## చూరగొండయ్య గుట్టను సందర్శించిన పర్యాటకులు
## పర్యాటక కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించి వదిలేసింది

**తాడ్వాయి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

పర్యాటక కేంద్రాలపై పట్టింపు లేనట్లుగా అటవీశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దేశ, విదేశాల నుండి పర్యాటకులు అటవీ అందాలను తిలకించేందుకు వస్తున్నారు. అడవిల్లో విహరిస్తూ ఆహ్లాదాన్ని పొందడమే లక్ష్యంగా వస్తున్నారు. పస్ర, మొండ్యాలతోగు, జలగలంచ, బ్లాక్ బెర్రి, తాడ్వాయిలోని వన కుటీరాలు,దామరవాయిలోని చూరగొండయ్య గుట్టలో రాతి గుహలు ఎంతో అద్భుతంగా ఉన్నాయి. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో వ్యాపరస్తులు, పర్యాటకులు, విద్యార్థులు వస్తున్నారు. మేడారం వెళ్లి సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకుంటున్నారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలు చేసి చిలకలగుట్టను సందర్శించుకుంటున్నారు. అక్కడి నుండి వాహనాల్లో కాటాపురం మీదుగా దామరవాయి సమీపంలోని చూరగొండయ్య గుట్టను సందర్శించారు. వాహనాలను కి.మి. దూరంలో నిలిపి పిల్లలు, మహిళలు, పురుషులు కాలినడకన గైడ్ సహాయంతో గుట్టకు వెళ్లారు. చెట్లు, గుట్ట రాళ్లలో ఉన్నటువంటి అద్భుత కట్టడాలు, నిర్మాణాలను చూసి ఆశ్చర్య పోయారు. ఈ గుట్టను పర్యాటక కేంద్రంగా చేస్తే బావుంటుందని అంటున్నారు. కేంద్ర మంత్రి ఆదివారం మేడారం వచ్చిన సందర్భంగా పర్యాటక కేంద్రాల్లో చూరగొండయ్య గుట్ట కూడా ఉందన్నారు. అలాగే పర్యాటక మంత్రి కొండ సురేఖ పర్యాట కేంద్రాలను అభివృద్ధి చేస్తామన్నారు. పర్యాటక కేంద్రాల జాబితాలో చూరగొండయ్య గుట్ట ఉందని, కానీ గాలికి వదిలేసినట్లుగానే పర్యాటక కేంద్రాలను వదిలేశారని ఆరోపిస్తున్నారు. అటవీశాఖ కూడా చోద్యం చూస ఉ్తందని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా స్థాయి అ ధికారులైతే క న్నెత్తి చూసిన దాఖలాల్లేవంటున్నారు. అటవీశాఖ అతిథి గృహాలు శిథిలమై పోతుంటేనే పట్టింపులేదని , పర్యాటక కేంద్రాలను ఏమి పట్టించుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



# మహిళా సాధికారికతకు పెద్ద పీట

**కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారికతకు పెద్ద పీట వేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు.



కేసముద్రం మండలంలో మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు జిరో వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అమీనాపురం గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుఢ్యానికి ఉపయో గపడతాయన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆ తర్వాత చంద్రుతండా గ్రామపంచాయతి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు, వైస్ చైర్మన్‌లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, బండారు వెంకన్న, దయాకర్, దస్రునాయక్, సురేందర్, రావుల మురళి, వసంతరావు, అయూబ్‌ఖాన్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, అల్లం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద కొనసాగుతున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోడ్డున పడిన ఆటో కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆటో యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేసారు.



ఈమేరకు గూడూరులో శనివారం ఆటోల బంద్ పాటించి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఆటో నడపడమే జీవనాధారంగా బ్రతుకుతున్న కొంతమంది ఆటో కార్మికులు ఉచత బస్సు పథకం వల్ల ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఆటో కార్మికులకు సబ్సిడి ద్వారా బ్యాంకు రుణాలు అందివ్వాలని, నెలనెల గౌరవ వేతనం మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ఆటో కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తమ వినతిపత్రంలో డిమాండ్ చేసారు. రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా శనివారం మండలంలో ఆటోల బంద్ పాటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బానోతు హరి, దుర్గాల సోమశేఖర్, బండారి వెంకన్న, రామోజి, అజ్జు వెంకన్న, నర్సయ్య, రఫీ, రాహుల్, వవీరస్వామి, మహమూద్ పాల్గొన్నారు.

# అన్నిరకాల పంటలకు బోనస్ ఇవ్వాలి

**కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

రైతు పండించిన అన్ని రాకల పంటలకు ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ డిమాండ్ చేసారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం హక్కుపత్రాలిచ్చిన పోడు భూములన్నింటికీ ఎలాంటి కొర్రీలు పెట్టకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వాలన్నారు. బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే అప్పుల్లో ఉన్న రైతులకు చాలామంది ప్రభుత్వ రుణమాఫీ పొందని వారు ఉన్నారని అన్నారు. గత రుణాల వడ్డీ చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామంటూ చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వడ్డీల చెల్లింపుతో సంబంధం లేకుండా వెంటనే అర్హులైన రైతులందరికి పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బట్టు నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె తాజ్‌పాషా, మండల కార్యదర్శి కొట్టం అంజయ్య పాల్గొన్నారు.




## హిందువులపై దాడికి నిరసన ర్యాలీ

**భీమదేవరపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో హిందువుల పై దాడికి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రోజున హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న అత్యాచారులకు నిరసనగా మతోన్మాదుల చేతిలో మృతి చెందిన హిందు బంధువులకు సంఘీభావంగా నిరసన ర్యాలీముల్కనూర్ హై స్కూల్ దగ్గర ప్రారంభించి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమన్వయ కార్యకర్తలు అయినా ముల్కనూర్ గ్రామానికి చెందిన దొంగల కొమురయ్య బత్తిని రాంబాబు గుండేటి శ్రీధర్ కర్ణ కంటి రమణ కంకల సదానందం బిందు శ్రీనివాస్ మాడుగుల అజిత్ త్రీ జ్ఞానేష్ ధర్మన్న గుడి కందుల అక్షయ్ అయితే సాయి దొంగల రణధీర్ బాలాజీ రాహుల్ పలువురు పాల్గొన్నారు



## త్రిపద చూర్ణ పుస్తకం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన కవి రచయిత పున్నం చందర్ రచించిన త్రిపద చూర్ణ పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఆదివారం రోజున కరీంనగర్ లోని శ్రీ భవాని సాహిత కళావేదిక ఆధ్వర్యంలో డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ సినీగే రచయిత మోనశ్రీ మల్లిక్ హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ అతిధులుగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవి రచయిత పున్నం చందర్ మాట్లాడుతూ కరోనాకాలంలో శతకం 108 పద్యాలతో పుస్తకం విడుదల చేయడం జరిగిందని తెలుగు



సాహిత్యం పట్ల ఇప్పటివరకు 150 వచన కవితలు వివిధ అంశాల గురించి రచనలు రాయడం జరిగిందని రాష్ట్రీయ జాతీయస్థాయిలో పురస్కారాలు అవార్డులు అందుకున్నానని తెలుగు సాహిత్యం కాపాడాలని అన్నారు. చిన్ననాటి స్నేహితులు బంధువులు గ్రామ ప్రజలు కవి పున్నం చందర్ ను అభినందించారు

## మీ సేవల ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

### జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా





అర్హులకు చేరువయ్యేలా ఈ ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం వరంగల్ మీ సేవల వారి ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుండి ఎంజిఎం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, మీ సేవల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధామెరలో దుమ్ము లెపిన డప్పు కళాకారుల దరువు

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండలములోని ధామేర గ్రామములో ఆదివారం రోజున డప్పు కళాకారుల ప్రదర్శన చేస్తూ ఆట పాటలతో చూపరులను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు దాధాపు 20మంది టిమ్ తో గొర్రె మైసైయ్య 80 దాన కార్యక్రమానికి హాజరై వినూత్న రీతిలో కనువిను ఎరుగని రీతిలో డప్పు కళాకారులు ప్రదర్శించడం కళ రుపంగానే మిగిలింది డప్పు కళాకారులు మీడియా తో మాట్లాడుతూ కళ అనేది అందరికీ సాధ్యం కాదని కష్టపడితే సాధించవచ్చని అన్నారు. ఈ సంధర్భంగా అన్నారు....



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మండలంలోని లైన్‌తండాలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో సందర్శించి అక్కడి సమస్యలపై మాట్లాడారు. అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నందున ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలన్నారు. కాంటా జరిగి ధాన్యం మిల్లులకు తరలించిన వారం రోజుల్లోగా రైతులకు బోనస్‌తో సహా పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడను ఏర్పాటు చేసి మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించాలన్నారు. ఎజెన్సీలో పట్టేదార్ పాసుపుస్తకాలు లేని రైతుల విషయంలో ప్రత్యేక ధృష్టి సారించి వారికి కూడా బోనస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కమిటీ సభ్యుడు ఈరెల్లి మల్లేష్, లింగాల రాజు, ఎల్లగౌడ్, సురేష్, చంద్రు, వెంకన్న, శ్రీను, రవి, ఈరన్న పాల్గొన్నారు.



## కరాటే ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించిన.ఎదురుగట్ల సహస్ర.

**.ప్రభాత వార్త ఎల్కతుర్తి**




మండలములోని కోతుల నడుమ గ్రామానికి చెంది న ఎదురుగట్ల సహస్ర ఆదివారం రోజున కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్షిప్ 2024 2025 పోటీలు జరుగగా సీనియర్ కరాటే మాస్టర్ భూసారపు బాబురావు ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ శాంతినగర్ నుండి పలువురు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగిందనీ ఈ విభాగంలో ఫైనల్ రౌండ్ లో ఎదురుగట్ల సహస్ర బంగారు పతకం సాధించడం హర్షణీయమని మాస్టర్ బాబురావు అన్నారు ఈ బంగారు పతకం సాధించినందుకు కరటే మాస్టర్,పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు సహస్ర ను కొనియాడారు.

## కబ్జాకు పాల్పడ్డారని ముగ్గురిపై కేసులు నమోదు

### ఇంతే జార్గంజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎండి సుకూర్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

వరంగల్ నగరం లోని దేశాయి పేట్ ప్రాంతానికి చెందిన జన్ను జయరావు తండ్రి పేరు రాజుకట్టయ్య కు దేశాయి పేట్ లో గల సర్వే నెంబర్ 306, 307 లలో 368 గజాల స్థలం ఉండగా అట్టి స్థలాన్ని సిలువేరు మోహన్ బాబు, తండ్రి పేరు: కనకయ్య, సిలువేరు గిరిబాబు తోపాటు సిలివేరు వినయ్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా చొరబడి స్థలంలో హద్దులుగా ఉన్నటువంటి ఖనీలను తొలగించారని సదరు బాధితుడు స్థానిక పరిధిలో ఉన్న ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు 447,427,506 (పాతవి) సెక్షన్లలో కేసులు నమోదు చేసి విచారణ చేపట్టామని స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సుకూర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం

**ఐనవోలు,ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆదివారం తె లిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్ర కారం పంతిని గ్రామ చింతకుంట క్రా స్ వద్ద ఆటోలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో పా టు వెళ్లి ఆటోను పట్టుకున్నట్లు తె లిపారు.అట్టి ఆటోలో సుమారు రెం డు క్వింటాళ్ల 40 కిలోల బియ్యం ఉండగా స్వాదినపరుచుకున్నట్లు పేర్కొన్నారు.బియ్యం యొక్క వి లువ రూ 4,800 వరకు ఉంటుం దని చెప్పారు.ఆటో డ్రైవర్ గంధం సతీష్ ఉర్సు వరంగల్ సదర్ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

గూడూరులో శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానికుడు అక్కెనపల్లి రంజిత్ అయ్యప్ప దీక్షలో కొనసాగుతుండగా ఆయన నివాసగృహంలో అయ్యప్ప పడిపూజ వేడుక భక్తి ప్రపత్తుల మధ్య నిర్వహించారు. గురుస్వామి పానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప పూజలు నిర్వహించి పదునెట్టాంబరి వెలిగించారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప శరణుగోష మారుమోగింది.

# ప్రతీ సమస్యకు పరిష్కారం భగవద్గీతలో లభిస్తుంది

**- సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి**

*జనగామ టౌన్, డిసెంబరు8 (ప్రభాతవార్త) :*

సమస్త మానవాళి జీవన విధానంలో ఎదురయ్యే ప్రతీ సమస్యకు పరిష్కారం భగవద్గీత చూపిస్తుందని బాణాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆస్థాన సిద్ధాంతి తి.న.చ. సంపత్కుమార కృష్ణమాచార్య అన్నారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక బాణాపురం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించారు.



అనంతరం నిర్వహించిన సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనరన రామ్‌రెడ్డి, కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధాంతి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ పాఠశాలలో భగవద్గీత బోధన తప్పనిసరిగా చేయాలన్నారు. గీతా ఒక మతగ్రంథం కాదని, అది మానవాళి ఆదర్శవంతమైన జీవితానికి మార్గదర్శి, దిక్సూచి అన్నారు. ఈసందర్భంగా పాల్గొన్న 70మంది విద్యార్థులను మూడు విభాగాలుగా విభజించి గీతాశ్లోకాలు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేస్తారు. ఈ కార్యక్రమంలో జనగామ నిర్వాహకులు గునిగంటి రామకృష్ణ, బిక్కి అలావేణిమంగ, లావణ్య, కుమార్, వివిధ పాఠశాలల ఆచార్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఔట్‌సోర్సింగ్‌లో 11న డాటా ఎంట్రీ ఆపరేటర్ అర్హత పరీక్ష

*జనగామ టౌన్, డిసెంబరు8 (ప్రభాతవార్త) :*

జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన జారీచేసిన నోటిఫికేషన్‌కు సంబంధించిన ఏడుపోస్టులకు డాటా ఎంట్రీ ఆపరేటర్ ఆధారిత అర్హత పరీక్షను జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఐడీఓసీ సెంటర్‌లో ఈనెల 11న (బుధవారం) నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత సాధించిన 268మందికి సంబంధించిన సమాచారం వైద్య కళాశాల వెబ్‌సైట్‌లో పొందుపర్చబడినది, ఆ అభ్యర్థులు వారి అప్లికేషన్ రశీదు, ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని వచ్చి ఉదయం 10గంటలకు ముందుగా రిపోర్టు చేయగలరని, వారికి మాత్రమే పరీక్ష నిర్వహించబడునని పేర్కొన్నారు. వారిని మూడు బ్యాచ్‌లుగా చేసి మొదటి బ్యాచ్ 11గంటల నుంచి పరీక్ష నిర్వహించబడునని, అర్హత సాధించిన 268మంది అభ్యర్థులకు వైద్య కళాశాల కార్యాలయం నుంచి ఫోన్, ఎస్ఎంఎస్ ద్వారా కూడా సమాచారం అందించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో దబ్బగుంటపల్లి విద్యార్థులు

*బచ్చన్నపేట, డిసెంబరు8 (ప్రభాతవార్త) :*



విజ్ఞాన, విహారయాత్రలో భాగంగా దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆదిరెడ్డి మెమోరియల్ అకాడమి చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్‌రెడ్డి సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప, లక్నవరం, వేయిస్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం లను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీర్, గొట్టె కనకయ్య, శ్రీవిద, దీక్షిత, మమత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడూరు మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్‌నాయకులు

*రఘునాథపల్లి, డిసెంబరు8 (ప్రభాతవార్త) :*



మండలం లోని కోడూరు మాజీ సర్పంచ్ దుబ్బాక చంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించగా ఆయన భౌతిక కాయాన్ని రఘునాథపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, మాసంపల్లి లింగాజీ, మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్, యువజన నాయకులు లోని శ్రావణ్ మాజీ ఎంపీటీసీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బ్లాంకెట్‌ల పంపిణీ

*రఘునాథపల్లి, డిసెంబరు8 (ప్రభాతవార్త) :*




స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడాకారులు మినుముల యాదవరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మనోజ్‌కుమార్‌రెడ్డి వారి తల్లి రమ సౌజన్యంతో క్లబ్ ఆధ్వర్యంలో వందమందికిపైగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కందుల అనిల్‌కుమార్ అధ్యక్షత వహించగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీకాంత్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, శంకర్‌రెడ్డి, రవికుమార్, త్రెసారెడ్డి, శైలజయాదిరెడ్డి, కృష్ణకుమార్, రహీంపాషా, కర్నాకర్, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, నవీన్, యాదిరెడ్డి, కుటుంబ సభ్యులు సురేందర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

*బచ్చన్నపేట, డిసెంబరు8 (ప్రభాతవార్త) :*



ప్రమాదవశాత్తు దున్నకం ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటనలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కట్కూరు గ్రామానికిచెందిన మ్యాక మల్లయ్య పెద్దకుమారుడు మ్యాక అర్జున్ (38) అదే గ్రామానికిచెందిన లింగం వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడింది ఈసంఘటనలో ట్రాక్టర్ కిందపడిపోయిన అర్జున్ అక్కడికక్కడే మృతిచెందాడు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*

సోమవారం భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) ::*

దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. తొలుత ఈ వైద్యశిబిరాన్ని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.చైతన్య, డా.ఎస్.ఎస్.రాజు, డా.పీ.రాజశేఖర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.చైతన్య మాట్లాడుతూ ...మారుమూల గ్రామమైన శ్రీనగర్ కాలనీ గ్రామంలో చిన్నపిల్లల కోసం ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ వైద్యశిబిరంలో యూఎస్ఏ, యూకేకు చెందిన డాక్టర్‌లు ఎస్.ఎన్.రాజు, భద్రాచలం స్వాతి పిల్లల హస్పిటల్ వైద్యుడు పీ.రాజశేఖర్‌లు నవజాత శిశువు నుంచి 14 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న సుమారు 150 మంది పిల్లలను పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో రూ.80వేల విలువ గల మందులను ఉచితంగా అందించారు. వైద్యశిబిరం అనంతరం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించిన డాక్టర్‌లను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జిలకర నాగరాజు, కొప్పుల మురళి, జిలకర చంటి, కంచర్ల నాగరాజు, జుంజురి జైసింహాలతో పాటు కమల, రాజశేఖర్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సాంస్కృతిక పోరాటాలు స్ఫూర్తిదాయకం



నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ప్రజా సాంస్కృతిక పోరాటాలు స్ఫూర్తిదాయకం అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ అన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని ఆదివారం నర్సంపేట పట్టణంలోని కానూరి తాతనగర్(వాసవి కళ్యాణ మండపం)లో నిర్వహించారు. కౌన్సిల్ ముందుగా పాకాల క్రాస్ రోడ్డు సెంటర్ నుండి బస్టాండ్ మీదుగా హాల్ వరకు కళాకారులు కళా ప్రదర్శనలతో ప్రదర్శన నిర్వహించారు. కౌన్సిల్ ప్రారంభిస్తూ హాలు వద్ద అరుణోదయ జెండాను అరుణోదయ రాష్ట్ర నాయకులు బద్దుల పాపన్న ఎగురవేశారు. కౌన్సిల్‌లో సాంస్కృతిక విప్లవంలో అమరులైన కళాకారులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సభా ప్రాంగణం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఈ సభలో జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ పురోగతి శ్రమజీవి నెత్తుటిబొట్టులోనే వుందని అరుణోదయ నమ్మిందని అన్నారు. సకల సంపదలే కాదు, సమస్త కళలూ, సాంస్కృతీ శ్రమ నుంచే పుట్టాయని ఎలుగెత్తి చాటిందన్నారు శ్రమజీవి చెమటచుక్క నుండి పుట్టిన తెలంగాణ, నగ్జల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నదన్నారు. పోరాట కాలంలో ప్రజల నాలుకలపై తొణికిసలాడిన ప్రజాకళారూపాలు బుర్రకథ, నాటిక, నాటకం, నృత్యరూపకం తదితర ప్రజాకళారూపాలను తన ఆయుధంగా మలుచుకొని దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పోరాడుతూ ఉన్నదని అన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలో మోడీ నాయకత్వాన బ్రాహ్మణీయ హిందుత్వ భావజాల విస్తరణకు మతోన్మాద దాడులు చేస్తున్నారన్నారు. ప్రజల జీవన విధానాన్ని విధ్వంసం చేస్తూ సాంస్కృతిక దాడిని తీవ్రతారం చేస్తున్నారన్నారు. మీడియా, సోషల్ మీడియా, సినీ రంగ తదితర రంగాలను వారి ఆధీనంలోకి తీసుకొని బ్రాహ్మణీయ భావజాలమే ప్రజల భావజాలంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు. అసలైన ప్రజల సాంస్కృతిక విధానాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంలో సాంస్కృతిక కర్తవ్యాన్ని భుజాన ఎత్తుకుని నాటి నుంచి నేటి వరకు కొనసాగుతున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజా సంస్కృతిక పోరాటాలను తీవ్రతాలను చేయాలనొ ఎప్పటిలాగే ప్రజా పోరాటాలకు వాడి వేడి అందించాలని తెలిపారు. ఈ కౌన్సిల్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షుడు కే విశ్వనాథ్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ భీమశంకర్, ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం సరళ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, ఆమర్ల రాజన్న, సిలువేరు ఉప్పలయ్య, సుమన్, మధు, రాజేందర్, పిడిఎస్‌యు కొమ్ముక రవి, విక్రం తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గ్రామస్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు

నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త



గ్రామస్థాయి సీఎం కప్ పోటీలను ఎన్ఎస్‌యూఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్, ఆకులతండా గ్రామ సర్పంచ్ బానోతు రాము నాయక్ ప్రారంభించారు. ఆదివారం ఇలుకాలపల్లి గ్రామంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి యువకులలో, బాల బాలికలో ఉండే క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ సీఎం కప్ లక్ష్యమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఇటుకాలపల్లి సెక్రెటరీ శంషోద్దీన్, ఆకులతండా సెక్రెటరీ శ్రీధర్, ఏనుగల్ తండా సెక్రెటరీ రమేష్, పీఈటీ శ్రీలత, గ్రామ కారోబార్ రాజేశ్వర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని సర్వాపురంలో సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న పద్మశాలి భవనాన్ని ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వపురం అధ్యక్షులు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వతహాగా నిధుల సేకరణతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆదర్శమని అన్నారు. పద్మశాలి సర్వపురానికి చుట్టూ పహారి గోడ కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే అన్నారు. పద్మశాలీలంతా ఒక తాటిపై ఉండడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శి (కార్యాలయం) గంజి శ్రీనివాస్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నే శరత్ బాబు, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, రాష్ట్ర కార్యదర్శులు పెండం శివానంద్, వలపదాసు శ్యాంసుందర్, గుడిమల్ల కృష్ణ రావు, జిల్లా నాయకులు, మహిళా కార్యవర్గం వందలాది మంది పద్మశాలీయులు పాల్గొన్నారు.

## రేపటి నుండి మండలస్థాయి క్రీడా పోటీలు

చెన్నారావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త

సీఎం కప్పు మండలస్థాయి క్రీడా పోటీలు స్థానిక సిద్ధార్థ హైస్కూల్లో రేపటినుండి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. ఇట్టి పోటీలకు గ్రామస్థాయిలో విజేతలైన క్రీడాకారులు మండలస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఇట్టి పోటీలను సంబంధిత పీడీలు, పీఈటీలు, ఇతర అధికారులు పర్యవేక్షణ చేస్తూ క్రీడా పోటీలను విజయవంతం చేయాలన్నారు.

## యువజన కాంగ్రెస్ పటిష్టతకు తన వంతు కృషి

### -మండల యూత్ అధ్యక్షుడు బండి

చెన్నారావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త



యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నూతన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ అన్నారు. ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో హరీష్ మరోసారి మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరీష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాడన్నారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు వేల సంఖ్యలో ఉద్యోగాలు వచ్చాయన్నారు. అలాగే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. కాగా ఎమ్మెల్యే సహకారం ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన ప్రోత్సహించిన ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దన రమేష్, తప్పేట రమేష్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్‌లతో పాటు నాయకులకు యూత్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాల్ నాయక్ తండాలో వృద్ధురాలు ఆత్మహత్య

చెన్నారావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన పూరి(65) అనే వృద్ధురాలు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడిందన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం నయం కాక మనస్థాపానికి లోనై శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎంలో చేర్పించారన్నారు. ఆరోగ్యం విషమించి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందన్నారు. మృతురాలి కుమారుడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం చెరుకుకొమ్ము తండాలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. తండాకు చెందిన కోర్ర హరిసింగ్ వాంకుడోతు రాజ్యలు అనారోగ్యానికి గురయ్యారు. వీరు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో హరిసింగ్ పేరా రూ.60,000లు అలాగే రాజ్య పేరా రూ.10,000లు మంజూరయ్యాయి. అట్టి చెక్కులను ఎల్లాయిగూడెం మాజీ ఎంపీటీసీ, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రమబాయిరాథోడ్ వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, సంవత్సర కాలంలో పాత అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ ప్రజలకిచ్చిన పథకాలు త్వరితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొర్ర మోహన్, వార్డు సభ్యులు వస్రాం బాలు, క్రిష్ణ, శ్రీను నాయక్‌లు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం

దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్లో ఆదివారం గ్రామస్థాయి సీఎం కప్ ఆటలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడి ఐలయ్య, పిటి ఇటుకాల దేవేందర్, కారోబార్ పోలోజు రాంబాబు, ఆరెల్లి చందన, శరత్, అజయ్ పాల్గొన్నారు.



# సైన్స్ ఫెయిర్‌లో రాణించిన మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు

**అధ్యాపక బృందాన్ని, రాణించిన విద్యార్థులను, అభినందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఆదివారం సీనియర్ విభాగంలో నిర్వహించిన జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు వేముల సాయిచరణ్, ఎస్ సాయిచరణ్ లు మురికి నీటిని శుద్ధీకరణ చేయడం ఎలా అనే అంశంపై పరిశోధన ప్రాజెక్టు చేశారు. అలాగే బండారి శివ యాదవ్, అరుణ్ కుమార్ లు ఇండస్ట్రియల్ లో కెమికల్ విడుదలయ్య సమయంలో సిగ్నల్స్ ను ఎలా కనిపెట్టాలో తెలుసుకునే అంశంపై పరిశోధన ప్రాజెక్టు చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు చేసిన విద్యార్థులు వారు చేసిన ఆయా పరిశోధన ప్రాజెక్టుల గురించి న్యాయ నిర్ణేతలకు వివరించి ద్వితీయ బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్వితీయ బహుమతులను పొందిన మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు మెమొంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుంటూ, పరిశోధన కేంద్రాల్లో ప్రతిభ కనబరుస్తూ, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యారంగంలో పోటీ పడడం అభినందనీయమన్నారు. అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, సైన్స్ టీచర్లు శ్రీదేవి, సిహెచ్ రవి, ఎం రవిలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు.

## ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

**బస్సులు లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ఆర్టీసీ బస్సులు పెంచాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. ఆదివారం సుమారు గంటసేపు బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. హనుమకొండకు మరియు గోదావరిఖని మంచిర్యాలకు తగినన్ని బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని బస్సుల్లో ప్రయాణికులు నిల్చోని సుమారు రెండు గంటలపాటు వారి ప్రయాణ గమ్యస్థానానికి చేరుకోవాల్సి వస్తుందని ఆర్టీసీ యాజమాన్యం స్పందించి భూపాల్ పల్లి జిల్లా కేంద్రం నుండి బస్సులు మరిన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి

*నప్రభాతవార్త, రేగొండ :*

గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్రాంత ఎంజిఎం వైద్యులు అప్పల సుధాకర్ అన్నారు. రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో వైద్యులు సుధాకర్ సొంత కర్చులతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం గ్రామంలోని తన మిత్రులతో కలిసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో బడి గుడి గ్రంధాలయాలు తప్పనిసరిగా ఉండేలా పాలకులు చూడాలని అన్నారు. విజ్ఞానానికి మించిన ఆస్తి మరొకటి ఉండదని విజ్ఞాన సంపాదన కోసం గ్రంథాలలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇటీవల ఐఐటి పాట్నాలో సీటు సాధించిన విద్యార్థి అల్లం తేజస్విని, కరీంనగర్ లో వైద్య విద్యను అభ్యసిస్తున్న కొండమల్ల ప్రణయ్ లను వారు శాలువాతో సన్మానించారు. వారికి కొంత నగదు ప్రోత్సాహం కూడా అందజేశారు. గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలకు, అంగన్వాడి విద్యార్థులకు క్రీడ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక సభ్యులు నడిపల్లి ఆనందరావు, గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి అయిని శ్రీధర్ గౌడ్, రిటైర్డ్ ఎమ్మార్వో కట్టంగూరి నరసింహారెడ్డి, రిటైర్డ్ టీచర్ సూర రాఘవులు, గ్రామస్తులు అప్పల రాజనర్సయ్య, రమణయ్య, శ్రీపతి సంతోష్ బాబు, బండి భద్రయ్య, దూలం దామోదర్, పిట్ట వెంకట నరసయ్య, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



## ఐఎన్‌టియుసి మహిళా విభాగం అధ్యక్షురాలిగా శేషారత్నం

*భూపాలపల్లి, డిసెంబర్08, ప్రభాతవార్త*



సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) కేంద్ర కమిటీ అధ్యక్షురాలిగా భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న మద్దినేని శేషారత్నంను ఆ యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ నియమించారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షురాలిగా నాగ హేమారెడ్డి, లలిత శ్రీ, ఎం కల్పనలను నియమించారు. ఈ సందర్భంగా జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ మహిళల భద్రత, రక్షణ, సంక్షేమం కోసం ఈ మహిళా విభాగం కమిటీ పనిచేస్తుందని, మహిళల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేషారత్నం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని, ఈ నియామకంకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## ఆధునిక మానవ జీవితంలో ఆధ్యాత్మికత, శాంతి అవసరం

*భూపాలపల్లి, డిసెంబర్08, ప్రభాతవార్త*



ఆధునిక మానవ జీవితంలో ఆధ్యాత్మికత, శాంతి అవసరమని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ నూతన భవన నిర్మాణ పనులకు ఆదివారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ సమాజాన్ని శాంతిమార్గంలో నడిపించేందుకు బ్రహ్మకుమారీస్ చేస్తున్న పనులు గర్వకారణమని అన్నారు. మౌంట్ అబూ తరువాత మన రాష్ట్రంలో బ్రహ్మకుమారీస్ శాంతీ సరోవర్ ఉండటం గొప్ప విషయమని అన్నారు. భవన నిర్మాణంకు తనవంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. కాంగ్రేస్ నాయకులు గాదర్ల అశోక్, దాట్ల శ్రీనివాస్, అప్పం కిషన్, పిప్పాల రాజేందర్, క్యాతరాజు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో చింతకాని పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*కాటారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జడ్పీహెచ్ ఎస్ చింతకాని పాఠశాల విద్యార్థులు జూనియర్ విభాగంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తృతీయ స్థానాన్ని పొందడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులను మరియు గైడ్ ఉపాధ్యాయులు గండు రాజబాబు మరియు అజ్మీర రవీందర్ ని జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్ అభినందించడం జరిగిందని తెలిపారు.

జయశంకర్ వార్త

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్**

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :*



విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఉద్యోగులు ఈనెల 10 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు.. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్.. ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా విద్యా శాఖలో పనిచేస్తూ ఉన్న ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రమబద్ధీకరిస్తానని.. హామీ ఇచ్చి సంవత్సర కాలమైన తర్వాత కూడా ఆ వుసే ఎత్తడం లేదు అన్నారు..2023 వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళన సందర్భంలో.. ఇచ్చిన హామీని గుర్తు తెచ్చుకొని వెంటనే వారిని క్రమబద్ధీకరించాలని.. అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 19600 మంది ఉద్యోగులకు భద్రత కల్పించాలని, అందరికీ జీవిత ఆరోగ్య భీమా సదుపాయాలు కల్పించాలన్నారు . ఉద్యోగ విరమణ చేసేవారికి 20 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు... ఏఐటీయూసీ నాయకులు కోరిమి సుగుణ, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సాయం

*ప్రభాతవార్త, రేగొండ :*



ఇటీవల అనారోగ్యంతో చెందిన మృతుని కుటుంబాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలేరావ్ మనోహర్ రావు పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన తనువుల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయనకు కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు భలే రావు మనోహర్ రావు పరమర్శించారు. మిత్రుల కుటుంబాన్ని ఓదార్చి, 25 కేజీల బియ్యం, వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి రేగొండ మండలం యువజన సంఘం నాయకులు కోయిల క్రాంతి, గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తకొండ సమ్మయ్య, ఉపాధ్యక్షులు బొల్లారపు భద్రయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీ లో భూపాలపల్లికి చెందిన ఇద్దరికి ప్రాధాన్యత

*భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ లో భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికీ ప్రాతినిధ్యం కల్పించారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికీ ప్రాతినిధ్యం కల్పించారు . తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబా షేక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అజారుద్దీన్ ను ఎన్నుకున్నారు. ఈ నియామకం సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

కురవి,డిసెంబర్8,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారిపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గద పదేండ్లలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆరోపించారు. పార్టీ నాయకులు అందినకాడికి దోచుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే పథకాలు వచ్చాయని మిగిలిన వారికి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇందిరమ్మ



రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పేద కుటుంబంలోని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు కార్పోరేట్‌స్థాయిలో విద్యా బోధనలు అందించడం కోసం రాష్ట్రవ్యాప్తగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే కందికొండ గ్రామంలో రూ.125కోట్లతో అత్యాధునిక వసతులతో పాఠశాలల సముదాయం నిర్మించడం జరుగుతుందన్నారు. సర్వమతాలు, కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్8,ప్రభాతవార్త:



సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. ఆదివారం సర్వశిక్ష అభియాన్ వారు సంఘం జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షను సందర్శించి వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలు వారు విధులు నిర్వహిస్తున్నారని గత ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామి మేరకు వారిని రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య రామోజి, కల్లెం లక్ష్మారెడ్డి, శంకర్‌నాయక్, విజయ్‌నాయక్, అశోక్, రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షుడిగా పోలోజు భిక్షపతి ఎన్నిక

దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త





దుగ్గొండి పిఆర్‌టి యు టిఎస్ మండల శాఖ అధ్యక్షుడిగా పోలోజు భిక్షపతిని కమిటీ సభ్యు లు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రం లో ఆదివారం పిఆర్‌టియు సమావేశం జరిగింది.ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న అసోసియేట్ అధ్యక్షుడిగా వీర భద్రయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు.ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్స్ లోన్ సరెండర్ బిల్లులు డీఏలు వెంటనే మంజూరు చేయాలన్నారు.ఈ ఎన్నిక రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరుపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఎ అజీజ్, పిఆర్‌టియు నాయకులు కిరణ్, రఘుపతి, ఈదునూరి రవీందర్ రెడ్డి, ఎన్ రఘు, సుశీల, పాడి సుదర్శన్, ఎస్కే అహ్మద్ పాషా, పద్మశ్రీ భానుమూర్తి, లీల, అరుణ, సంధ్య, సాంబయ్య, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్‌లు సరఫరా చేయాలి

బయ్యారం,డిసెంబర్8,ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్‌లు సరఫరా చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట, గొల్లగూడెం, గౌరారం, వినోబానగర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వారం నుండి తుఫాన్ చిరుజల్లులతో రైతులను అతలాకుతలం చేస్తుందని పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వెంటనే రైతులకు టార్పలిన్‌లు పంపిణీ చేయాలని కోరారు. తుఫాన్ వల్ల తేమశాతం రావడం లేదని ఉన్నతాధికారులు అర్థంచేసుకొని తేమశాతాన్ని తగ్గించాలని అన్నారు. వర్షానికి తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## రైతుల శ్రమిష్టి కృషితో అభివృద్ధి

దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రైతుల శ్రమిష్టి కృషితో వ్యవసాయ సాగు చేస్తే మేలైన దిగుబడులు వస్తాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని తిమ్మంపేట గ్రామంలో చిల్లిఫార్మస్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటేడ్ సంఘం డైరెక్టర్లను ఆదివారం ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాటా మిర్చికి జీయోగ్రాఫీకల్ ఇండెక్స్ ట్యాగ్ లభించడం ఎంతో సంతోషం అన్నారు.రైతలు తలుచుకుంటే ఏ పనినైనా సాధించవచ్చునన్నారు.రైతులు మన ప్రాంతంలో పండించిన చపాటా రకము మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగిందన్నారు.అధిక ధరలు లభిస్తుంటాయన్నారు.గతంలో మిర్చి పంటకు నల్ల పురుగు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి, బెంగుళూర్ నుండి శాస్త్రవేత్తలను పిలిపించి నేషనల్ ద్వారా పరీక్షలు చేయించడం జరిగిందన్నారు.తాజాగా జిఐ ట్యాగ్‌తో ఈ రకం మిర్చికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు.అనంతరం డైరెక్టర్లను సన్మానించారు.నరహరి రాజ్‌కుమార్ రెడ్డి, సౌదారపు శోభన్ బాబు, పాలడుగుల చంద్రమౌళి, ఈదుల అశోక్, పుదిల రాజేందర్, బొదే కరుణాకర్ రెడ్డి, పోశాల పాణి, కోమండ్ల రమణరెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ డైరెక్టర్ తోటకూరి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, దొనపాటి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా రమేష్‌నాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్8,ప్రభాతవార్త:




ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షునిగా భూక్య రమేష్‌నాయక్ నియామకం అయ్యారు. ఈ సంరదర్భంగా ఆదివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందున ఎల్‌హెచ్‌పిఎస్ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి హరినాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్, జిల్లా అద్యక్షుడు ఆంగోతు చందులాల్, పట్టణ అధ్యక్షులు మూడు రవినాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నారాయణపురం కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**-ఎమ్మెల్యేకు వినతి**

బయ్యారం,డిసెంబర్8,ప్రభాతవార్త:



మండలంలోని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్న రమేష్‌ను తొలగించాలని ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి తన పదవిని అడ్డంపెట్టుకొని ఇంటి పట్టాల పేరుతో రూ.5వేలు, కళ్యాణలక్ష్మి చేయిస్తానని రూ.10వేలు, ఎన్‌జిఆర్ఎస్ గొర్ల షెడ్ కింద రూ.20వేలు, పంచాయతీ పనులు చేసుకోవడానికి రూ.31వేలు తన ఖాతాలో జమచేసుకొని ఇవ్వకుండా బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, కొమరయ్య, రమణ, మల్లయ్య, స్వామి, వీరస్వామి, సురేష్, బిక్షం, రాము, పుల్లారావు, ప్రభాకర్, సోమయ్య, రాంచంద్, సాయిబాబు, మోహన్‌రావు, ఉమ, బాలయ్య, గణేష్, సంపత్, బాలయ్య, సుధాకర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

## - పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి



పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. రైతు సంఘం(ఏకేఎస్) మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాండురంగాపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు అనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ, ఏఐటియుసి విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపిఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఐదుకులపాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారాయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## - మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల



రుద్రంపూర్, ప్రభాతవార్త:

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడపలో ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో హాజరైన వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో



అంచెలంచలుగా చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నుంచి 25 రోజులలోనే రెండు లక్షల లోపు అప్పు ఉన్న 22,22,067 మంది రైతులకు రూ. 18 వేల కోట్లు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసి 21 వేల కోట్లు రైతులకు చెల్లించిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల్లో సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చామని, దానిని అమలు చేస్తున్నామని, వారం లోపల రైతులు అకౌంట్లో ఆ డబ్బులను వేసామన్నారు. ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరం కూడా ఎండకుండా పంటలకు నీరు అందించామని అన్నారు. పదివేల కోట్లు చెల్లించి సీతారామ ప్రాజెక్టు మిగతా నీటిపారుదల ప్రాజెక్టులను నిధుల దుబారా లేకుండా బాధ్యతతో సకాలంలో పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. గతంలో కంటే పంటల విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా రూ. 10,440 కోట్లు చెల్లించామని, గతంలో గిట్టుబాటు ధర కల్పించడం లేదని ధర్నాలు చేసిన రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, కల్లాల మీద ప్రాణాలు వదిలిన రైతులను గత ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వేదికపై సన్న వడ్లకు లక్షా 19వేలు పొందిన కట్టా సాంబశివరావు, 62 వేలు బోనస్ పొందిన ముగితే కరుణాకర్ మాట్లాడుతు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే తమకు బోనస్ వచ్చిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, మాజీ సర్పంచ్ లు కళావతి, జగదాంబ, పెనగడప నాగరాజు, పేవర్ల దుర్గారావు, మాలోత్ లక్ష్మణ్, కట్టా సంతోష్, కోరం కృష్ణ, నసీరుద్దీన్, మన్నే శ్రీనివాస్, ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీను, మన్నెం వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కట్టా వెంకయ్య, గోరె బాబు, అల్లి వినయ్, అజ్గర్, జలీల్, లడ్డా , మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం





చర్ల,ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలో మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ... టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో 158వ వారంకు చేరుకుందని అన్నారు. కాగా ఆదివారం పెద్దాడ వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని సతీమణి పెద్దాడ ప్రమీలదేవి, కుమారుడు వీ.వీ.నరసింహారావులు పంపిన విరాళంతో 200ల మందికి అన్నదానం చేశామని అన్నారు. పేదవారి ఆకలి తీర్చడానికి ఈ వారంతపు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దాతలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దొడ్డి రమణారావు, ముమ్మనేని అరవింద్, మాజీ ఉపసర్పంచ్ శిరిపురపు శివ, దొడ్డ ప్రభుదాస్, పాశికంటి సంతోష్, దొడ్డి సూరిబాబు, ఉమ్మలేటి మల్లికార్జునరావు, పున్నం రామకృష్ణ, భూక్య నరేష్, తదితరులు తమ సేవలందించారు.

## నేరాలు-దారుణాలు

### అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో అన్నదానం



తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో అయ్యప్ప మాల ధారులు శబరిమలైకు బయలేరుతుండగా మేళతాళాలతో వీడ్కోలు పలికారు. స్థానిక శ్రీలక్ష్మీ నరసింహ ఫ్రూట్స్ దుకాణం సమీపంలో అయ్యప్ప దీక్ష అనంతరం శబరిమలై వెళుతుండగా అయ్యప్పల మాల ధారుల కుటుంబ సభ్యులు



పెద్ద సంఖ్యలో తరలిరాగా, అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై బి. కొండలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెరిక నాగేశ్వరరావు, ఈలప్రోలు లాలయ్య, ముక్కా బసవయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొన్నం శ్రీకాంత్, బొడ్డు మల్లయ్యస్వామి, సత్యం, దూపాటి భద్రరాజు, దూపాటి నరేష్‌రాజులు ఎస్సైను ఈ సందర్భంగా సన్మానించారు. ఆలయ అర్చకులు మణికంఠ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### కలుపు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పాల్వంచ క్రైం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:

మద్యానికి బానిసైన వ్యక్తి క్షణికావేశంలో కలుపుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ మండలం నాగారం కాలనీకి చెందిన భూక్యా వీరు కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన వీరు తరచూ భార్య లక్ష్మీతో గొడవపడేవాడు. మద్యం సేవించి ఏ పనికి పోకుండా ఇంట్లోనే ఉండటంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తనకు మద్యానికి డబ్బులు ఇవ్వాలని మృతుడు గొడవ పెట్టుకోగా తన వద్ద లేవని భార్య చెప్పి పనికి వెళ్లిపోయింది. దీంతో క్షణికావేశంలోమృతుడు ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే అతన్ని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఏఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి కుమార్తె సారక్క, కొడుకు ఈశ్వర్‌లు ఉన్నారు.

### సాయి మాలదారులచే రథోత్సవం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరము లో ఆదివారం సాయి మాల ధరించిన స్వాములచే బాబా వారికి రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్నానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్,సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోతవాల కార్యక్రమం

*ఆలేరు ,డిసెంబర్ 8 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ మాట్లాడుతూ ప్రభుత్వము ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమం గురించి అమలు చేసిన నేతన్నకు చేయూత నేతన్నకు బీమా పథకం గురించి వివరించారు ఆలేరు నియోజకవర్గంలో 1870 మంది నేత కార్మికులకు 16.19 కోట్లను, నూతన



బీమా పథకం కింద 1.20 కోట్లను సంవత్సరకాలంలో అందజేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్, గట్టు రాజు, సిద్దులు, చేనేత సహకార సంఘాల , కార్యాలయ సిబ్బంది, చేనేత కార్మికులు పాల్గొన్నారు

## నూతన కార్యవర్గ అభినందన సభ

*తుర్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల వీర శైవ లింగాయత్ నూతన కమిటీ కార్యవర్గ అభినందన సభను ములకలపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా అడక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జెలుగు అడివప్ప, మహిళా అధ్యక్షురాలు మాధురి, ఉపాధ్యక్షులు మహదేవుని బాల లింగం ,కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించారు . కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహదేవుని ప్రభులింగం, అధ్యక్షులు మహదేవుని



శ్రీనివాస్, కోశాధికారి కడియాల అశోక్, జనరల్ సెక్రటరీ ఇమ్మడి సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఇమ్మడి రాజశేఖర్ సలహా కమిటీ సభ్యులు సుంకర కుమార్, ఇమ్మడి శంకరప్ప , గంధం నాగరాజు, ఉప్పు శేఖర్, కడియాల కుమార్, ఉమ్మడి కుమార్, గాజుల శివ, మహిళ సభ్యులు ఇమ్మడి రాధా, నాగమణి పాల్గొన్నారు

## మోటకొండూరర్ మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రభాతవార్త డిసెంబర్ 8మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని త్వరలో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు ,జర్నలిస్టులకు ఇండ్ల స్థలం కేటాయింపులు చేసి ఇండ్లు మంజూరు చేయిస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు .ఆదివారం యాదగిరిగుట్టలోని సన్నిధి హోటల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన లో జరిగిన అభివృద్ధి ,జరగబోయే పనులపై విలేకరులతో సమీక్ష నిర్వహించారు మోటకొండూర్ మండల సమస్యలు వారు దృష్టికి తీసుకెళ్లగా రాయగిరి మోత్కూరు రోడ్డు కాటపల్లి బ్రిడ్జి దగ్గర ఒక కిలోమీటర్ వరకు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న పడుతున్నారని, మండలంలో వర్టూరు నుండి అమ్మనబోలు వరకు ఆలేరు నుండి దిలావర్పూర్ మీదుగా మాటూర్ వరకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటి నిర్మాణం త్వరలో చేపట్టుతామని



తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని,మోటకొండూర్ చేరువు 2,3రోజులలో అలుగుపోస్తుందని తెలిపారు అలాగే జర్నలిస్టుల సమస్యలు కూడా త్వరలో తీర్ధమని తెలిపారు. మండలానికి అధిక నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరి చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మోత్కూరు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ లు చైతన్య, విమలలు ,మాజీ ఎ పి పి లు ,మాజీ జడ్ పి టి సి లు,మండల పార్టీ అధ్యక్షులు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

*తుర్కపల్లి ,డిసెంబర్ 8 ప్రభాతవార్త*

డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే సిపిఎం జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోత రాజు జహంగీర్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కారా ్యలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, ఆవుల కలమ్మ, కోట నాగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సోదరులకు బీర్ల ఐలయ్య సన్మానం.

*రాజాపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్లయాదేశ్ ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా రాజపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా అతని సోదరుడు బల్ల మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ఈ సందర్భంగా బల్లయాదేశ్ నేత బల్ల మహేష్ నేత అన్నదమ్ములను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువలతో సత్కరించారు. ఈ కార్యమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు గారు,విఠల్ నాయక్ రేణుకుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ , బొందుగుల గ్రామశాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్ , గోలి ఉదయ్ కిరణ్ నేత తదితరులు పాల్గొని అభినందించారు.



## నూతన దంపతులను ఆశీర్వదించి ఆర్థిక సాయం చేసిన కల్లూరి రామచంద్రారెడ్డి

*రాజపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రానికి చెందిన నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచ ంద్రారెడ్డి ఆశీర్వదించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎ స్ జిల్లా నాయకులు ఎర్రగో కుల జస్వంత్, రాజాపేట మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, భాస్కర్ తదితరులున్నారు



## రాజపేట మండలంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానన్న బీర్ల ఐలయ్యకుకు సన్మానం

*రాజపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 10 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం ఒక సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జరగడంత ోపాటు రాజపేట మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ ఆదివారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పాలన పూర్తి ఏడాది గడిచిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజపేట మండలంకు పాలెం గండి ద్వారా గొలుసు కట్టు చెరువులను రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు, బీజీల నిర్మాణాలు, బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు మండలంలోని అన్ని శాశ్వత సమస్యల పరిష్కారాలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడంతో ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుతూ సత్కరించారు. బల్ల యాదేశ్,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు బల్ల మహేష్,, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## 6 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత.

*రాజాపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



రాజపేట మండలం బొందుగుల గ్రామం చెందిన బొమ్మ నాగమణి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చేరగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నాగమణికి వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి ద్వారా 6,00,000 విలువైన చెక్కును మంజూరు చేసి అందజేశారు. ఆదివారం అట్టి చెక్కును నాగమణి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్లయాదేశ్, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, రాంజీ, నర్సెట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి స్వామి విగ్రహం ,అభిషేక పాత్రలు అందజేత

*తుర్కపల్లి ,నవంబర్ 8 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి



కొండపైన ఉన్న సన్నిధాన స్వాములకు పాముల జహంగీర్ జయమ్మ దంపతులు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహం, అభిషేక పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా గురు స్వామి తిప్పారం నాగ మాట్లాడుతూ సన్నిధానానికి స్వామివారి విగ్రహాన్ని అందజేయడం సంతోషకరమైన విషయమని, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అఇష్ట ఐశ్వర్యాలు స్వామి వారు కల్పించాలని, ఎల్లవేళలా అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు తిప్పారం బ్రహ్మచారి, సందీప్ చారి, కార్తీక్, బాలకృష్ణ ,మణికంఠ, సుంకి శివ, భాస్కర్ రెడ్డి ,నరేష్, అఖిల్, పాల్గొన్నారు

# ఉపాధిలో సోషల్ ఆడిట్ ఉ(పాధి)త్తదేనా..?

- అధికారులకు ఉపాధిగా మారిన ఉపాధిహామీ పథకం
- నో ఫీల్డ్ విజిట్
- అక్రమాలు కోట్లలో.. రికవరీ లక్షల్లో..
- అక్రమాలు చేసిన వారిపై చర్యలు ఎక్కడ..?
- ప్రభావం చూపని సంస్కరణలు



బచ్చన్నపేట, డిసెంబర్8 (ప్రభాతవార్త): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న పనుల్లో పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నాయి. చేయని పనులు చేసినట్లు రికార్డులు సృష్టించి వేతనాలు స్వాహా చేస్తున్నారు. అయినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సోషల్ ఆడిట్‌లోఅక్రమాలు బయటపడుతున్నా నామమాత్రపు చర్యలు తీసుకుంటూ వదిలేస్తున్నారు. 2016నుంచి ఇప్పటివరకు మండలంలో రూ.కోట్లకుపైగా అక్రమార్కులు సొంతానికి వాడుకున్నట్లు సోషల్ ఆడిట్ ద్వారా బయటపడింది. వీటిలో ఇప్పటివరకు కేవలం లక్షలు మాత్రమే రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగతా డబ్బులు ఏమయ్యాయో.. ఎటుపోయాయో ఇంకా తేల్చలేదు.

**- రకరకాల పనులు..:** ఉపాధిహామీ కింద నర్సరీల పెంపకం, మొక్కలు నాటడం, చెరువులు, కుంటలు, బావుల్లో పూడికతీయడం, వ్యవసాయ క్షేత్రాలు చదును చేయడం, వైకుంఠధామాలు, రైతువేదికలు, కల్లాల నిర్మాణం చేపట్టారు. పనుల్లో కూలీలకు చెల్లించిన వేతనాలు, జరిగిన పనులపై ఏటా సోషల్ ఆడిట్ నిర్వహించారు. చాలా గ్రామాల్లో పెద్దఎత్తున అక్రమాలు వెలుగుచూశాయి. అయినా అధికారులు అక్రమార్కుల నుంచి ఏళ్లకేళ్లుగా డబ్బులు రికవరీ చేయలేదు. బాధ్యులపై చర్యలు తీసుకోలేదు. దీంతో అక్రమాల్లో అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**- నో ఫీల్డ్ విజిట్..:** మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి పనుల్లో ఆఫీసర్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఫీల్డ్ విజిట్ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు చేస్తున్నారు. కూలీలు పనులు చేయకున్నా చేసినట్లు రికార్డు చేస్తున్నారు. అంతేకాదు పనులు ఎక్కడ చేస్తున్నారనేది అధికారులకు తెలియడంలేదు. బోర్డులపై పనులు, ఖర్చుల వివరాలు నమోదు చేయడం ఆగడం లేదు.

**- ప్రభావం చూపని సంస్కరణలు..:** ఉపాధిహామీ పథకం అమలులో అవినీతి జరుగుతున్నట్లు తేల్చిన కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్‌లో పనుల వివరాలు ఉంచాలని, కూలీలకు డిజిటల్ చెల్లింపులు చేపట్టాలని ఆదేశించింది. కూలీల ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసింది. పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను అమలు చేస్తుంది. పనిచేసే స్థలం నుంచే కూలీలు తమ ఫోటోలను అప్‌లోడ్ చేయాలని సూచించింది. అయినా అక్రమాలు ఆగడంలేదు.

**- పారదర్శకంగా పనులు..:** ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులతోపాటు కూలీల విషయంలో పారదర్శకత పాటిస్తున్నాం. సోషల్ ఆడిట్ ద్వారా నిర్ధారణ జరిగిన అక్రమాలపై దృష్టిసారించాం. డబ్బుల రికవరికి చర్యలు తీసుకుంటున్నాం. కూలీలకు పూరిసతస్థాయిలో పనికల్పిస్తున్నాం. వేతనాల చెల్లింపు పకడ్బందీగా చేపడుతున్నాం. ఎక్కడకూడా తప్పులు జరగడంలేదు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడుతామని ఏపీవో కృష్ణయ్య తెలిపారు.

## మానుకోట వ్యవసాయ
# మార్కెట్ పాలక మండలి ప్రమాణస్వీకారం

- -ఇందిరమ్మ రాజ్యంలో అందరు సుభిక్షంగా ఉన్నారు
- -గత ప్రభుత్వంలో చేసిన అప్పులు రూ.7లక్షల 19వేల కోట్లు
- -ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం
- -అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లు
- -రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




మహబూబాబాద్,డిసెంబర్8,(ప్రభాతవార్త): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరు సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని స్థానిక యశోధగార్డెన్‌లో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రి సీతక్క, ఎంపి బలరాంనాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌తో కలసి హాజరైయ్యారు. మొదటగా జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం 3లక్షల కోట్లు అప్పులు చేశామని చెప్పారని తీరా ఇప్పుడు లెక్కలు చూస్తే 7లక్షల 19వేల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6500కోట్ల వడ్డీలు కడుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతురుణమాఫి చేశామన్నారు. రాష్ట్రంలో 57ఇంటిగ్రేటెడ్



పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండుకళ్ల భావించి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరునెలల్లోనే రైతు రుణమాఫీ చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆడబిడ్డలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మొదటగా మంత్రులను గజమాలతో సత్కరించారు. కాగా వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలో చైర్మన్ సుధాకర్, వైస్‌చైర్మన్‌గా మధన్‌గోపాల్ లోయ, డైరెక్టర్లు వేశెట్టి ఏకాంబ్రం, జంగాల నర్సింహారావు, ఆవుల కట్టయ్య, బాదావత్ బిక్కునాయక్, బండి శైలజ, నర్సయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, మల్లయ్య, సులోచన, సయ్యద్ ఖాసిం, రాములు ప్రమాణస్వీకారం చేయగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పోతురాజు రాజు, భూక్య శ్రీను, చిందిరాల జ్ఞానేశ్వర్, బండి వెంకటరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, గునిగంటి కమలాకర్, సత్యపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, జంగాల విజయ్, తల్లాడ అంబరీష, ఖలీల్, ఆకుల శ్రీను, మురళిధర్‌రెడ్డి, రాంరెడ్డి, ఓంనారాయణ, అంజయ్య, మార్కెట్ డియం వెంకటేశ్వర్లు, కార్యదర్శి షంషీర్, సూపర్‌వైజర్ సంగ రమేష్, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు అరుణ్‌కుమార్, రవియాదవ్, డేటాఎంట్రీ ఆపరేటర్లు ఆంజనేయులు, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.



## శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

చిన్నగూడూరు,డిసెంబర్8,(ప్రభాతవార్త): మండలం ఏర్పడి అనేక సంవత్సరాలు అవుతున్నందున మండలకేంద్రంలోని శాశ్వత సభ్యత్వ ప్రభుత్వ భవనాలు నిర్మించి మండల అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావలు రాంరెడ్డి అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రామచంద్రునాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్లు ఉన్నారు.

## పూర్తిస్థాయిలో పాకాల తైమంది కరార్
### -రైతుల సమక్షంలో తైమంది నిర్ణయించిన ఎమ్మెల్యే

ఖానాపురం, డిసెంబర్ 8, (ప్రభాతవార్త)



జిల్లాలోనే ధాన్యాగారంగా పేరుగాంచిన పాకాల సరస్సు రబీ తైమందిని ఆదివారం రైతుల సమక్షంలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాల పూర్తి ఆయకట్టుకు త్రాగునీరు అందించేలా తైమందిని కరారు చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు ఐడి అధికారులు రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతుల అభిప్రాయాలను అధికారుల సమక్షంలో అడిగి తెలుసుకొని పాకాల ఆయకట్టుకు పూర్తి మొత్తంలో త్రాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 25 నుండి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తామని అన్నారు. ఏప్రిల్ 30 వరకు పంట చేతికి వచ్చే విత్తనాలను మాత్రమే సాగుచేసుకోవాలని కోరారు. మే లో ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. 2025లో ఖరీఫ్ నాటికి కాల్వల మరమత్తు పనులు చేపడుతామని అన్నారు. రైతులందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. చివరి ఆయకట్టు వరకు త్రాగునీరు అందిస్తామని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యాన్ని తేమ కొలిచే యంత్రాలు సరిగా పనిచేయడం లేదని వీటిని వెంటనే మర్చాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఈఈ సుదర్శన్, డీఈ రమేష్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జన్నోహన్ రెడ్డి, వెంకటప్రసాద్, సాగర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం

ఐనవోలు,(ప్రభాతవార్త): అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆదివారం తె లిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్ర కారం పంతిని గ్రామ చింతకుంట క్రా స్ వద్ద ఆటోలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో పా టు వెళ్లి ఆటోను పట్టుకున్నట్లు తె లిపారు. అట్టి ఆటోలో సుమారు రెం డు క్వింటాళ్ల 40 కిలోల బియ్యం ఉండగా స్వాధీనపరుచుకున్నట్లు పేర్కొన్నారు. బియ్యం యొక్క వి లువ రూ 4,800 వరకు ఉంటుం దని చెప్పారు. ఆటో డ్రైవర్ గంధం సతీష్ ఉర్ఫు వరంగల్ సదర్ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.